ఏక, ద్వంద్వ శాసన సభలు - విధులు

ప్రజాస్వామ్య వ్యవస్థలో అధ్యక్ష, పార్లమెంటరీ తరహా అనే రెండు ప్రధాన రకాలైన ప్రభుత్వాలున్నాయి. ఎక్కువ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పార్లమెంటరీ తరహావే. బ్రిటన్, భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మొదలైనవి ఇందుకు ఉదాహరణలు. అమెరికా, రష్యా, దక్షిణాఫ్రికా మొదలైన దేశాల్లో అధ్యక్ష తరహా ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. ఫ్రాన్సు లాంటి దేశాల్లో అధ్యక్ష, పార్లమెంటరీ తరహా ప్రభుత్వాల సమ్మేళనం పనిచేస్తుందని చెప్పవచ్చు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏకకేంద్ర, సమాఖ్య తరహా ప్రభుత్వాలుగా వర్గీకరించవచ్చు.

ఆధునిక కాలంలో ఎన్నో దేశాలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పరచుకున్నాయి. ఈ తరహా వ్యవస్థలో శాసన శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖలు ప్రభుత్వమనే ముక్కాలి పీటకు మూడు కాళ్లుగా పనిచేస్తున్నాయి. శాసనశాఖ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూ చట్టాలు చేస్తే... కార్యనిర్వాహక శాఖ వాటిని అమలు చేస్తుంది. న్యాయశాఖ చట్టాలకు అర్థ వివరణనిస్తుంది. మూడు సమాన హోదా కలిగి ప్రజాస్వామ్యమనే నావను మునగకుండా కాపాడతాయి. ఈ మూడింటిలో శాసన శాఖకు మిగిలిన రెండింటికంటే ఎక్కువ ప్రాధాన్యం ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులతో కూడిన శాసనశాఖ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తూ మిగిలిన రెండు శాఖలను ప్రభావితం చేస్తుంది. అదేవిధంగా కార్యనిర్వాహక, న్యాయశాఖలు కూడా శాసనశాఖను ప్రభావితం చేస్తాయి. పరిమితులు-సమతుల్యత (Checks and balances) సూత్ర ప్రాతిపదికగా ఈ మూడు శాఖలు పనిచేస్తాయి.

శాసనశాఖ లేదా పార్లమెంటుకు మాతృక లాంటిది బ్రిటన్. ఈ దేశంలో 1265వ సంవత్సరంలో పార్లమెంటు తొలి సమావేశం ఏర్పడింది. దీనిలో ప్రభువుల, మతాధికారుల, సామాన్య ప్రజల ప్రతినిధులున్నారు. వీరి దృక్పథాలు, ప్రయోజనాలు వేర్వేరు. అందువల విడివిడిగా సమావేశమయ్యేవారు. కాలక్రమేణా మతాధికారుల ప్రతినిధులు, ప్రభువుల ప్రతినిధులతో కలిసి సమావేశమయ్యేవారు. క్రమేణా మూడు సభలతో కూడిన పార్లమెంటు, రెండు సభల వ్యవస్థగా పరిణామం చెందింది. ప్రారంభదశలో ఇవి కేవలం రాజుకు సలహా సంఘాలుగా మాత్రమే పనిచేశాయి. ప్రజలలో రాజకీయ చైతన్యం క్రమేణా పెరిగింది. ఫలితంగా రాచరికం బలహీనపడింది. 18, 19వ శతాబ్దాలలో పార్లమెంటు తన ప్రాబల్యాన్ని పూర్తిగా నిరాకరించుకుంది. బ్రిటన్‌ను అనుసరిస్తూ మిగిలిన యూరోపియన్ దేశాలు... కాలక్రమంలో యావత్ ప్రపంచం ప్రజాస్వామ్యం దిశగా పయనించింది. ఫలితంగా నేడు ప్రజాస్వామ్యం ఒక భావనా సూత్రీకరణ(paradigm)గా మారింది.

ప్రభుత్వాలు.. రకాలు..

ప్రజాస్వామ్య వ్యవస్థలో అధ్యక్ష, పార్లమెంటరీ తరహా అనే రెండు ప్రధాన రకాలైన ప్రభుత్వాలున్నాయి. ఎక్కువ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పార్లమెంటరీ తరహావే. బ్రిటన్, భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మొదలైనవి ఇందుకు ఉదాహరణలు. అమెరికా, రష్యా, దక్షిణాఫ్రికా మొదలైన దేశాల్లో అధ్యక్ష తరహా ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. ఫ్రాన్సు లాంటి దేశాల్లో అధ్యక్ష, పార్లమెంటరీ తరహా ప్రభుత్వాల సమ్మేళనం పనిచేస్తుందని చెప్పవచ్చు.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏకకేంద్ర, సమాఖ్య తరహా ప్రభుత్వాలుగా వర్గీకరించవచ్చు. దేశమంతటికీ ఒకే ప్రభుత్వముంటే అది ఏకకేంద్ర ప్రభుత్వమని, జాతీయ, ప్రాంతీయ ప్రభుత్వాలు పనిచేస్తున్నట్లయితే వాటిని సమాఖ్య ప్రభుత్వాలని పిలుస్తారు. బ్రిటన్, న్యూజిలాండ్, నార్వే, స్వీడన్, డెన్మార్క్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు ఏకకేంద్ర ప్రభుత్వాలను ఏర్పరచుకుంటే... అమెరికా, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, ఇండియా, రష్యా, దక్షిణాఫ్రికా లాంటి దేశాలు సమాఖ్య ప్రభుత్వాలను ఏర్పరచుకున్నాయి. ప్రభుత్వ తరహాను బట్టి శాసన శాఖ విధుల్లో తేడాలుంటాయి. అందువల్ల క్లుప్తంగా ప్రభుత్వాల్లో రకాలను పేర్కొన్నారు.

శాసనశాఖ విధులు

- చట్టాల రూపకల్పన
- రాజ్యాంగ సవరణ
- ప్రజా సమస్యలను చర్చించడం
- పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో కార్యనిర్వాహక వర్గం (మంత్రి మండలి) పార్లమెంట్‌కు ఇష్టమున్నంత కాలం పనిచేస్తుంది.
- అవిశ్వాస/మహాభియోగ తీర్మానం ద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని, న్యాయమూర్తులను అభిశంసించడం
- ప్రభుత్వ నిర్వహణకు అవసరమైన వనరులను బడ్జెట్ రూపంలో ఆమోదించడం
- ప్రభుత్వంలో అవకతవకలు జరిగితే విచారణ చేయడం
- రాజ్యాంగ పరమైన వ్యవస్థలు సమర్పించిన నివేదికలను పరిశీలించి, తగిన చర్యలకు సిఫార్సులు చేయడం

మన దేశంలో...

భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పార్లమెంటరీ తరహా ప్రభుత్వముంది. శాసనశాఖ విధులన్నిటినీ పార్లమెంటు లేదా శాసనసభలు నిర్వహిస్తున్నాయి. కేంద్రంలో, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక,

బీహార్, జమ్ము కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ద్వంద్వ శాసనసభలున్నాయి. ప్రపంచంలో ఎక్కువ దేశాలలో ద్వంద్వ శాసనసభలు పనిచేస్తున్నాయి. ఇజ్రాయెల్, గ్రీస్, బల్గేరియా, పోర్చుగల్, ఫిన్లాండ్ లాంటి దేశాలలో ఏక శాసనసభ కొనసాగుతోంది. జె.ఎస్. మిల్, హెన్రీ మెయిన్, లార్డ్ ఆక్టన్ వంటి మేధావులు ద్వంద్వ శాసనసభను సమర్థిస్తే... ఏబిసైయిన్, థామస్ పైన్, బెంజమిన్ ఫ్రాంక్లిన్ వంటి వారు ఏక శాసనసభను సమర్థించారు.

బ్రిటన్, భారత్ వంటి దేశాల్లో దిగువసభ సభ్యులు ఐదేళ్ల పదవీ కాలానికి, అమెరికాలో దిగువసభకు రెండేళ్ల పదవీకాలానికి ఎన్నికవుతారు. శాసనశాఖను ఆయా దేశాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తారు. అమెరికాలో కాంగ్రెస్... బ్రిటన్, భారత్‌లలో జాతీయ స్థాయిలో పార్లమెంటు.. జపాన్‌లో డైట్, రష్యాలో డ్యూమా అని పిలుస్తారు. సాధారణంగా శాసనశాఖలోని సభ్యులను ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. ప్రతినిధుల ఎంపికకు పరోక్ష ఎన్నిక, నామినేషన్, వంశపారంపర్య పద్ధతులు కూడా ఉన్నాయి. ఇవి ఎక్కువగా ఎగువ సభ విషయంలో అమలవుతాయి.

ద్వంద్వ శాసనసభ ప్రయోజనాలు

- ఏక శాసనసభా వ్యవస్థలో కొనసాగే నియంతృత్వ ధోరణిని అరికడుతుంది.
- తొందరపాటుతో తీసుకునే చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు రెండో సభ ఉపయోగపడుతుంది. సాధారణంగా దిగువసభ తీవ్ర భావాలను ప్రతిబింబిస్తుంది. ఎగువసభ తన మితవాద ధోరణితో దానికి అడ్డుకట్ట వేసి మధ్యేమార్గాన్ని అవలంబించడానికి దోహదం చేస్తుంది.
- ప్రజా సమస్యలపై వివాదాలేర్పడినప్పుడు నిర్దిష్ట ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడానికి వీలవుతుంది. రెండుసభలు ఆమోదం పొందాలంటే కొంత జాప్యం జరుగుతుంది. ఆ సమయంలో ప్రజాభిప్రాయాన్ని రూపొందించవచ్చు.
- అల్పసంఖ్యాక వర్గాలకు, మేధావులకు, విద్యుక్త వర్గాలకు (Functional group) ప్రాతినిధ్యమివ్వడానికి వీలవుతుంది. ఎగువసభ ద్వారా వీరికి ప్రాతినిధ్యం కల్పించవచ్చు.
- ఎక్కువ సందర్భాల్లో ఎగువసభ శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటవుతుంది. దీనిలోని సభ్యులు అందరూ ఒకేసారి పదవీ విరమణ పొందరు. రెండు, మూడేళ్లకొకసారి కొంత శాతం సభ్యులు పదవీ విరమణ చేయడం.. ఆ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి కొత్తవారిని ఎన్నుకోవడం సాధారణంగా అనుసరించే పద్ధతి. ఈ పద్ధతిలో మారుతున్న ప్రజాభిప్రాయం ప్రతిబింబిస్తుంది.
- ఆధునిక కాలంలో శాసన నిర్మాణం క్లిష్టతరమైంది, కాలయాపనతో కూడింది. ద్వంద్వ శాసనసభా విధానం ద్వారా పనిభారం తగ్గుతుంది. త్వరితగతిన శాసనాలు రూపొందించవచ్చు. అంతేకాకుండా ఒక సభ ఆమోదించిన బిల్లును రెండో సభ సమీక్షిస్తూ దానిలోని లోటుపాట్లను సవరిస్తుంది.
- సమాఖ్య వ్యవస్థ ఉన్న భారత్, అమెరికా వంటి దేశాల్లో రాష్ట్రాలకు కేంద్ర పార్లమెంటులో ప్రాతినిధ్యమివ్వడానికి ద్వంద్వ శాసనసభ అవసరం. అలాగే మనదేశంలో విధాన పరిషత్ ద్వారా స్థానిక ప్రభుత్వాలకు రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం కలుగుతుంది.
- ప్రపంచంలో ఎక్కువ దేశాలు ద్వంద్వ శాసనసభ విధానాన్ని అనుసరించడమే ఆ వ్యవస్థ ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నాయి.

ఏక శాసనసభ ప్రయోజనాలు

- వ్యవస్థీకరణ సులభం. జవాబుదారీతనాన్ని స్పష్టంగా నిర్దేశించవచ్చు.
- అనవసర జాప్యం ఉండదు.
- ఘర్షణను నివారించవచ్చు.
- నిర్వహణ ఖర్చు తక్కువ. వర్ధమాన దేశాలు ఉభయ శాసనసభలను నిర్వహించలేవు.
- ఎగువ శాసనసభలు సాధారణంగా మితవాద భావాలు కలిగి ప్రగతి నిరోధకాలుగా వ్యవహరిస్తాయి. ఆ సమస్య ఏక శాసనసభలో తలెత్తదు.
- ప్రభావ వర్గాల ప్రాతినిధ్యానికి రెండో సభ ఉండాలనే నిబంధనేమీ లేదు. ఏక శాసనసభలో కూడా కొన్ని స్థానాలను వీరికి రిజర్వు చేసి నామినేషన్ పద్ధతి ద్వారా ప్రాతినిధ్యం కల్పించవచ్చు.
- సమాఖ్య వ్యవస్థలో ప్రాంతీయ ప్రభుత్వాల ప్రాతినిధ్యానికి ఎగువ సభ అవసరమన్న వాదనలో పసలేదు. ప్రస్తుతం శాసనసభలు పార్టీ ప్రాతిపదికన పనిచేస్తున్నాయి. ఎగువసభకు ఎన్నికైన సభ్యులు కూడా పార్టీ నిర్దేశాల మేరకే ఓటు వేస్తున్నారు. కాని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న దాఖలాలు లేదు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటంలో దిగువసభ ఏ మాత్రం తీసిపోదు.

ఆబి సయ్యిద్ అభిప్రాయపడినట్లు 'ఎగువసభ దిగువసభను వ్యతిరేకించడం తుంటరితనం; ఎగువసభ దిగువసభతో ఏకీభవించడం, అవసరం.'

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో ద్వంద్వ శాసనసభా పద్ధతిని ఏ చట్టం ప్రకారం ప్రవేశపెట్టారు?
   ఎ) 1858 బి) 1909 సి) 1919 డి) 1935
2. వీటిలో ఏది ద్వంద్వ శాసనసభ ప్రయోజనం కాదు?
   ఎ) పనిభారాన్ని తగ్గిస్తుంది
   బి) రాష్ట్రాలకు ప్రాతినిధ్యమిస్తుంది
   సి) ప్రభావ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తుంది
   డి) ఖర్చుతో కూడుకున్నది
3. కిందివాటిలో ఏది.. ఏక శాసనసభ ప్రయోజనం?
   ఎ) బాధ్యతను గుర్తించడానికి వీలవుతుంది
   బి) నిర్దిష్ట ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో

తోడ్పడుతుంది

సి) సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యమివ్వడానికి వీలవుతుంది

డి) నియంతృత్వ ధోరణిని అరికడుతుంది

4. రాష్ట్రాలలో ద్వంద్వ శాసనసభా విధానం ఏ చట్టం ద్వారా అమల్లోకి వచ్చింది.

ఎ) 1919 బి) 1935 సి) 1947 డి) 1950

5. ఆంధ్రప్రదేశ్‌లో విధాన పరిషత్ ఎప్పుడు రద్దయింది?

ఎ) 1956 బి) 1960 సి) 1985 డి) 1987

6. ప్రస్తుతం భారతదేశంలో ఎన్ని రాష్ట్రాల్లో విధాన పరిషత్‌లున్నాయి?

ఎ) 28 బి) 7 సి) 8 డి) 6

7. ప్రతి రాష్ట్రంలో విధాన పరిషత్ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన నిపుణుల సంఘం?

ఎ) మొదటి పాలనా సంస్కరణల సంఘం

బి) రెండో పాలనా సంస్కరణల సంఘం

సి) సర్కారియా కమిషన్

డి) వాంఛూ కమిటీ

8. రాజ్యసభలో ప్రస్తుత సభ్యుల సంఖ్య?

ఎ) 250 బి) 245 సి) 236 డి) 235

9. ఆంధ్రప్రదేశ్‌లో విధాన పరిషత్ సభ్యుల సంఖ్య?

ఎ) 90 బి) 294 సి) 85 డి) 60

10. రాజ్యాంగంలో ఏ ప్రకరణ ప్రకారం విధాన పరిషత్ ఏర్పాటు లేదా రద్దు కుదురుతుంది?

ఎ) 162 బి) 165 సి) 167 డి) 168

సమాధానాలు

1) సి 2) డి 3) ఎ 4) బి 5) సి 6) డి 7) బి
8) బి 9) ఎ 10) డి

భారత పార్లమెంటు నిర్మాణం-అధికారాలు, విధులు

మన దేశ అత్యున్నత శాసనశాఖ పార్లమెంటు. దేశ చట్టబద్ధ సార్వ భౌమత్వానికి ప్రతీక భారత పార్లమెంటు. భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అవసరాల ఆధారంగా పరిపాలనకు అవసరమైన చట్టా లను ఈ చట్టసభ రూపొందిస్తుంది. రాజ్యాంగంలోని 79వ అధికరణ పార్లమెంటు నిర్మాణం గురించి తెలుపుతుంది. రాజ్యసభ, లోక్‌సభ, రాష్ట్రపతిని కలిపి పార్లమెంటుగా పిలుస్తారు. 1954లో జి.వి.మా లాంకర్ సూచనను అనుసరించి కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌ను రాజ్యసభగా, హౌస్ ఆఫ్ పీపుల్‌ను లోక్‌సభగా హిందీలో నామకరణం చేశారు.

రాజ్యసభ

- రాజ్యసభ గురించి రాజ్యాంగంలోని 80వ అధికరణ తెలుపు తుంది. పార్లమెంటు ఎగువసభ రాజ్యసభ. ఇది శాశ్వతసభ.
- 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని అనుసరించి రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఆరేళ్లు. ప్రస్తుత రాజ్యసభ సభ్యుల సంఖ్య 245. రాష్ట్రాల నుంచి 229 మంది, ఢిల్లీ నుంచి ముగ్గురు, పాండిచ్చేరి నుంచి ఒక్కరు ఎన్నికవుతారు. సాహిత్యం, కళలు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో, సామాజిక సేవలో విశిష్ట వ్యక్తిత్వం ఉన్న మరో 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు.
- నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో రాష్ట్రాల్లోని ఎం.ఎల్.ఏ.లు రాజ్యసభ సభ్యులను ఎన్నుకుంటారు. ప్రతి రెండేళ్లకోసారి 1/3 వంతు మంది సభ్యులు పదవీ విరమణ చేయగా, అంతే స్థాయిలో కొత్త సభ్యులు ఎన్నికవుతారు.

రాజ్యసభ ప్రత్యేకాధికారాలు, విధులు

- 249వ అధికరణ ప్రకారం రాజ్యసభ 2/3 వంతు మెజార్టీతో ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించి రాష్ట్ర జాబితాలో పేర్కొన్న ఏదైనా ఒక అంశం జాతీయ ప్రాముఖ్యతను కలిగి ఉందని భావిస్తే ఆ అంశంపై పార్లమెంటు శాసనం చేస్తుంది.
- 312వ అధికరణ ప్రకారం దేశంలో నూతన అఖిల భారత సర్వీసు లను ఏర్పాటు చేయాలంటే రాజ్యసభ తీర్మానం తప్పనిసరి.
- రాష్ట్రపతి ఎలాంటి అత్యవసర పరిస్థితిని విధిస్తూ ప్రకటన చేసిన ప్పటికీ, దానిని పార్లమెంటు ఆమోదించాలి. ఒకవేళ ఆ సమ యంలో లోక్‌సభ రద్దయి ఉంటే, రాజ్యసభ ఆ ప్రకటనను తప్పని సరిగా ఆమోదించాలి.
- ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే తీర్మానాన్ని మొదట రాజ్య సభలో మాత్రమే ప్రవేశపెట్టాలని రాజ్యాంగంలోని 67వ అధికరణ చెబుతోంది.

లోక్‌సభ

- పార్లమెంటు దిగువసభ లోక్‌సభ. ఇది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. లోక్‌సభ సభ్యుల సంఖ్యను పార్లమెంటు నిర్ణయి స్తుంది. 1951, 1952లో పార్లమెంటు ఆమోదించిన ప్రజా ప్రాతి నిధ్య చట్టాలను అనుసరించి లోక్‌సభలో మార్పులు చేర్పులు చేసే అధికారం పార్లమెంటుకు ఉంటుంది.
- 81వ అధికరణ లోక్‌సభ నిర్మాణాన్ని గురించి వివరిస్తుంది. 82వ అధికరణను అనుసరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత ఒక డీలిమిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, దాని సూచనల ప్రకారం పార్లమెంటు లోక్‌సభ సభ్యుల సంఖ్యపై తుది నిర్ణయం తీసుకుం టుంది. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణను గెర్రీ మాండ రింగ్‌గా అమెరికాలో పేర్కొంటారు. మనదేశంలో పూర్తిగా అదే పద్ధతిని పాటించకపోయినప్పటికి, దీనికి ప్రత్యేక పద్ధతిని పాటిస్తు న్నారు.
- 1952లో 498 మంది లోక్‌సభ సభ్యులుండగా ప్రస్తుతం 543+2 సభ్యులు ఉన్నారు. ప్రస్తుత సభ్యుల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించారు. 84వ రాజ్యాంగ సవరణను అనుసరించి 2026 వరకు ఈ సంఖ్యను మార్చకూడదని నిర్ణయించారు. 530 మంది సభ్యులను రాష్ట్రాల నుంచి, 13 మంది సభ్యులను కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్నుకోగా, ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను రాష్ట్రపతి నియమిస్తారు.
- 87వ రాజ్యాంగ సవరణ ప్రకారం 2001 జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించారు. జస్టిస్ కులదీప్‌సింగ్ నాయకత్వంలోని డీలిమి టేషన్ కమిటీ సూచనలను ఆధారం చేసుకుని పునర్ వ్యవస్థీకరణ చేశారు. సంఖ్య విషయంలో ఎలాంటి మార్పులు లేనప్పటికీ రిజర్వేషన్ల విషయంలో మార్పులు, రిజర్వ్‌డ్ స్థానాల సంఖ్య పెరిగాయి.
- లోక్‌సభ పదవీకాలం అయిదేళ్లు. పూర్తికాలం కాకముందే రాష్ట్రపతి రద్దు చేయవచ్చు. 1952లో మొదటి ఎన్నికలు జరిగాయి. 2004లో జరిగిన ఎన్నికలు 14వ సాధారణ ఎన్నికలు. ఈ మధ్యకా లంలో అయిదుసార్లు మధ్యంతర ఎన్నికలు జరిగాయి. అతి తక్కువ కాలం కొనసాగిన లోక్‌సభ 12వ లోక్‌సభ, అతి ఎక్కువ కాలం కొనసాగింది అయిదవది. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో లోక్‌సభ పదవీకాలాన్ని ఒక ఏడాది వరకు పొడిగించ వచ్చు.
- లోక్‌సభకు పోటీ చేయాలంటే సాధారణ అభ్యర్థి పదివేల రూపా యల డిపాజిట్, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఐదు వేలు చెల్లించాలి. అభ్యర్థి 25 ఏళ్ల వయసు కలిగి ఉండాలి. రూ. 25,00,000 వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చు.

- లోక్‌సభ సమావేశాలకు లోక్‌సభ ద్వారా ఎన్నుకున్న స్పీకర్ అధ్యక్ష త వహిస్తారు. స్పీకర్ లేని పక్షంలో డిప్యూటీ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. మన లోక్‌సభ మొదటి స్పీకర్ జి.వి. మౌలంకర్. ప్రస్తుత స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ. ఎక్కువ కాలం స్పీకర్‌గా పనిచేసింది బలరాం జక్కర్.
- లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు పొందాలంటే సభలో కనీసం 1/10 వంతు స్థానాలు పొందాలి. అతడికి కేబినెట్ హోదా కల్పిస్తారు.

లోక్‌సభ ప్రత్యేకాధికారాలు

- లోక్‌సభలో సంపాదించే మెజార్టీపైనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆధారపడి ఉంటుంది.కేంద్రమంత్రి మండలిని అధికారం నుంచి తొలగించగలిగేది లోక్‌సభ మాత్రమే.
- అవిశ్వాస తీర్మానం, అభిశంసన తీర్మానాలు లోక్ సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అధికార బిల్లులు లోక్‌స భలో వీగిపోయినా లేదా ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అనధికార లేదా ప్రైవేట్ బిల్లులు నెగ్గినా కూడా ప్రభుత్వం రాజీనామా చేయాలి.
- ఒక బిల్లు ఆర్థికమైనదా? కాదా? అనే విషయాన్ని లోక్‌సభ స్పీకర్ నిర్ణయిస్తారు. ఆర్థిక బిల్లులను మొదట లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. దీని ఆమోదం పొందిన తర్వాత రాజ్యసభకు పం పుతారు. అయితే ఆ బిల్లుపై రాజ్యసభ 14 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే ఆ బిల్లు ఆమోదించినట్లుగానే పరిగణిం చాలి.
- సాధారణ బిల్లుల విషయంలో లోక్‌సభకు, రాజ్యసభకు మధ్య వివాదాలు తలెత్తినట్లయితే రాష్ట్రపతి 108 అధికరణను అనుస రించి ఉభయసభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు. వివాదం తలెత్తిన బిల్లుపై ఓటింగ్ జరిపినపుడు, లోక్‌సభ అభీష్టమే నెగ్గుతుంది.

పార్లమెంట్ అధికారాలు

- కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితా, అవశిష్ట అధికారాలపై పార్ల మెంటు చట్టాలను రూపొందిస్తుంది. కొన్నిసార్లు రాష్ట్ర జాబితా లోని అంశాలపై కూడా శాసనాలు చేయవచ్చు.
- భారత రాజ్యాంగాన్ని మూడు పద్ధతుల ద్వారా పార్లమెంటు సవరించగలుగుతుంది.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ, చైర్మన్‌లను ఆయా సభలు ఎన్నుకొంటాయి.
- రాష్ట్రపతి, సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, కాగ్, ఎన్నికల కమిషనర్లపై వచ్చే ఆరోపణలను విచారిస్తుంది.
- పార్లమెంటు శాసనబద్ధ ఆమోదం లేనిదే మన దేశంలో ఎలాంటి పన్నులు విధించరాదు.
- అనేక వివాదాస్పద అంశాలపై ప్రత్యేక విచారణ కమిటీలను ఏర్పాటు చేయవచ్చు.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. భారతదేశంలో శాఖాపరమైన వ్యయాలకు, అక్రమాలకు వాచ్‌డా గ్‌లా ఉండే కమిటీ ఏది?

ఎ) అంచనాల కమిటీ

బి) పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ

సి) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ డి) పబ్లిక్ అస్యూరెన్స్ కమిటీ

2. రాష్ట్రపతి తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి సమర్పించిన పుడు, వారు ఆ విషయాన్ని ఎవరికి తప్పనిసరిగా తెలపాలి?

ఎ) ప్రధాన ఎన్నికల అధికారి

బి) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి

సి) లోక్‌సభ స్పీకర్ డి) అటార్నీ జనరల్

3. ఎవరికి నోటీసును ఇవ్వడం ద్వారా సభలో అర్ధ గంట చర్చను లేవనెత్తవచ్చు?

ఎ) సభాధిపతి బి) సభ సెక్రటరీ జనరల్

సి) పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి

డి) సంబంధిత శాఖా మంత్రి

4. భారతదేశ చరిత్రలో కాస్టింగ్ ఓటును వినియో గించుకున్న ఏకైక స్పీకర్?

ఎ) జోస్ (కేరళ) బి) షాన్మోదేవి (హెచ్.పి.)

సి) బాలయోగి (లోక్‌సభ)

డి) అబ్దుల్ హషీమ్ (డబ్యు.బి.)

జవాబులు	1	2	3	4
	C	C	B	A

కేంద్ర మంత్రిమండలి

భారతదేశ పరిపాలనలో అత్యంత కీలకపాత్రను పోషించే కేంద్ర మంత్రిమండలి వాస్తవిక పాలనాధికారాలను నిర్వహిస్తుంది. రాష్ట్రపతి దేశాధిపతిగా వ్యవహరిస్తారు. ప్రధానమంత్రి... ప్రభుత్వాధిపతిగా పార్లమెంటరీ ప్రభుత్వాన్ని నడిపిస్తారు. దేశపరిపాలనా సమన్వయ కర్తగా కేంద్ర స్థాయిలో, రాష్ట్రాలతో వ్యవహరించడంలో ప్రధానమంత్రి పాత్ర అద్వితీయమైంది. భారతదేశ పరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరు మీద నిర్వహిస్తున్నప్పటికీ వాస్తవంలో పరిపాలన నిర్వహించేది మాత్రం ప్రధానమంత్రి అధ్యక్షతన ఉండే కేంద్ర మంత్రిమండలి. లోక్‌సభలో మెజారిటీ సాధించిన రాజకీయ పక్షానికి చెందిన నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. ఇందిరాగాంధీ ప్రధానిగా రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొన్నారు. దేశానికి రెండుసార్లు తాత్కాలిక ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత గుల్జారీలాల్ నందాకే దక్కుతుంది. చిన్న వయసులో ప్రధానమంత్రి పదవిని చేపట్టిన ఘనత రాజీవ్‌గాంధీది. తొలి తెలుగు ప్రధానిగా, దక్షిణ భారతదేశం నుంచి మొదటి ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.వి. నరసింహారావు. మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ కాగా, పూర్తికాలం పదవిలో కొనసాగిన కాంగ్రేసేతర ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి. మొదటిసారిగా సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ ప్రధాని మన్మోహన్ సింగ్.

- 74(1) అధికరణను అనుసరించి ప్రధానమంత్రి అధ్యక్షతన ఒక మంత్రిమండలి ఉంటుంది. రాష్ట్రపతికి దేశ పరిపాలనలో సలహాలు, సహాయాన్ని అందిస్తుంది. మంత్రిమండలి రాష్ట్రపతికి ఇచ్చిన సలహాలను న్యాయస్థానంలో సవాలు చేయరాదు.
- 75(1) ప్రకరణ ప్రకారం ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. అతని సలహా మేరకు ఇతర మంత్రులను నియమిస్తారు.
- 75(2) అధికరణ ప్రకారం రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకే మంత్రిమండలి అధికారంలో కొనసాగుతుంది.
- 75(3) ప్రధానమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది. కేంద్ర మంత్రులుగా పనిచేసే వారందరూ తప్పనిసరిగా పార్లమెంటు సభ్యులై ఉండాలి.
- 75(5) ప్రకారం సభ్యుడు కానట్లయితే ఆరు నెలల్లో ఏదో ఒక సభకు ఎన్నిక కావాలి.
- 78(1) అధికరణ ప్రకారం కేంద్ర మంత్రిమండలి తన నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియజేయాల్సి ఉంటుంది.
- 78(2) ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి స్వయంగా సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఒక మంత్రిత్వశాఖకు సంబంధించిన మంత్రి ఏదైనా ఒక అంశంపై ప్రకటన చేసినప్పుడు అది ప్రభుత్వ నిర్ణయమా? కాదా? అనే అంశంపై రాష్ట్రపతి వివరణ కోరవచ్చు.
- కేంద్ర మంత్రిమండలి సమావేశాలకు ప్రధాని అధ్యక్షత వహిస్తారు. మంత్రిమండలిలో కేబినెట్, రాష్ట్రమంత్రులు, డిప్యూటీ మంత్రులుగా వర్గీకృతమైన మంత్రిమండలికి ప్రధాని అధిపతిగా వ్యవహరిస్తారు. ప్రధానమంత్రి సలహాను అనుసరించి రాష్ట్రపతి మంత్రుల నియామకం, శాఖల కేటాయింపు, తొలగించడం చేస్తారు.
- ప్రధాని లోక్‌సభకు నాయకుడిగా వ్యవహరిస్తారు. ప్రధాని సలహాను అనుసరించి రాష్ట్రపతి లోక్‌సభను రద్దుచేస్తారు. లోక్‌సభలో ఏదైనా బిల్లుపై చర్చ జరిగేటప్పుడు ప్రధాని సభా నాయకుడిగా సమాధానం చెప్పి, మిగిలిన మంత్రులతో సమాధానం చెప్పించాలి.
- కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలను రాష్ట్రపతికి, రాష్ట్రపతి అభిప్రాయాలను మంత్రిమండలికి తెలపడం ద్వారా వీరి మధ్య ప్రధాని వారధిగా పనిచేస్తారు. విదేశాలతో వ్యవహరించేటప్పుడు ప్రధాని దేశ నాయకుడిగా వ్యవహరిస్తారు.
- ప్రధానమంత్రి పదవిరీత్యా ప్రణాళికా సంఘానికి, జాతీయాభివృద్ధి మండలికి, జాతీయ సమైక్యత మండలికి, జాతీయ భద్రత మండలికి, అంతఃరాష్ట్ర కౌన్సిల్‌కు, జాతీయ జనాభా నియంత్రణా మండలికి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.
- వివిధ రాజ్యాంగ సంస్థల అధిపతులను నియమించే సందర్భంలో ప్రధాని సలహాను అనుసరించి రాష్ట్రపతి నియామకాలు చేస్తారు. NHRC చైర్మన్, సభ్యులను నియమించే కమిటీకి నేతృత్వం వహిస్తారు.
- అంతర్జాతీయంగా అలీన దేశాల కూటమి వంటి సంస్థలకు నాయకత్వం వహించడం విదేశాంగ విధాన నిర్ణయీకరణలో కీలక పాత్ర పోషిస్తారు.

కేంద్ర మంత్రిమండలి

భారతదేశంలో కేంద్ర మంత్రిమండలి పరిపాలనా నిర్వహణలో కీలకపాత్రను పోషిస్తుంది. 75(1) అధికరణ ప్రకారం ప్రధాని సలహాను అనుసరించి రాష్ట్రపతి మంత్రి మండలిని నియమించగా 77(2) అధికరణ ప్రకారం మంత్రులకు పదవీ బాధ్యతలను అంటే శాఖలను కేటాయించేది కూడా రాష్ట్రపతే. 1949లో గోపాలస్వామి అయ్యంగార్ కమిటీ సూచనలను అనుసరించి మంత్రిమండలిని మూడు స్థాయిల్లో అంటే కేబినెట్, స్టేట్, డిప్యూటీ మంత్రులుగా వర్గీకరణ చేశారు. డిప్యూటీ ప్రధానమంత్రి గురించి రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు.

మంత్రిమండలి అధికారాలు, విధులు

- పార్లమెంటు చేసే శాసనాలకు రూపకల్పన చేయడం, పార్లమెంటు ఆమోదించిన శాసనాలను అమలు చేయాల్సిన బాధ్యత మంత్రి మండలిపై ఉంటుంది.
- విదేశాల నుంచి దేశ రక్షణ, ఆంతరంగికంగా శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలను చేపట్టడం అంటే రాష్ట్రాలకు తోడ్పాటును ఇవ్వడం. విదేశీ వ్యవహారాలను నిర్వహించడం కేంద్ర మంత్రిమండలి బాధ్యత.
- దేశ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఆదాయ, వ్యయాల పట్టిక అయిన బడ్జెట్ రూపకల్పన, ఆర్థిక వనరులను సమకూర్చు కోవాల్సిన బాధ్యత మంత్రిమండలిపై ఉంది.
- కేంద్ర మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది. మంత్రిమండలిలోని ఏ సభ్యుడు ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోయినా మంత్రిమండలి మొత్తం రాజీనామా చేయాలి. ప్రధాని రాజీనామా చేసినా మంత్రిమండలి రద్దు అవుతుంది.

ప్రాక్టీస్ బిట్స్

1. **ఏ రాజ్యాంగ సవరణ కేంద్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ సభ్యుల సంఖ్యలో 15% మించరాదని పేర్కొంది?**
   ఎ) 86 బి) 91 సి) 92 డి) 93

2. **ప్రధాన మంత్రులుగా నియమితులయ్యేనాటికి పార్లమెంటులోని ఏ సభలోనూ సభ్యులు కానివారు?**
   I) ఇందిరా గాంధి II) హెచ్.డి. దేవేగౌడ
   III) పి.వి. నరసింహా రావు IV) మొరార్జీ దేశాయ్
   ఎ) I, III బి) II, III
   సి) II, III, IV డి) I, II, III, IV

3. **ప్రధానమంత్రి రాజీనామా చేసినా లేదా మరణించినా వెంటనే జరిగే పరిణామం?**
   ఎ) సీనియర్ మంత్రి ప్రధాని కావడం
   బి) మంత్రిమండలి రద్దు అవుతుంది
   సి) రాష్ట్రపతి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది
   డి) లోక్‌సభను రద్దుచేసి తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారు

4. **లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే కనీసం ఎంత మంది సభ్యుల సంతకాలతో నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది?**
   ఎ) 50 మంది బి) 54 మంది
   సి) 55 మంది డి) 100 మంది

5. **కేంద్ర ప్రభుత్వంలో పనిచేసిన మొదటి మహిళా మంత్రి?**
   ఎ) సరోజిని నాయుడు బి) విజయలక్ష్మి పండిట్
   సి) సుచేతా కృపలానీ డి) రాజేంద్ర కుమారి అమృత్‌కౌర్

6. **కేంద్ర మంత్రిమండలి ఎవరి విశ్వాసం పొందినంత వరకు అధికారంలో ఉంటుంది?**
   ఎ) రాష్ట్రపతి బి) లోక్‌సభ
   సి) ప్రజలు డి) పార్లమెంటు

7. **పార్లమెంటును ఎదుర్కొకుండానే అతితక్కువ కాలం పనిచేసి రాజీనామా చేసిన ప్రధాని?**
   ఎ) ఎ.బి. వాజ్‌పేయ్ బి) చరణ్ సింగ్
   సి) ఐ.కె. గుజ్రాల్ డి) హెచ్.డి. దేవేగౌడ

జవాబులు	1	2	3	4	5	6	7
	B	C	B	A	D	A	B

ప్రధానమంత్రి – మంత్రి మండలి

'పార్లమెంటరీ ప్రభుత్వానికి పుట్టినిల్లు'గా బ్రిటన్‌లో విస్తృతంగా ప్రచారంలో ఉన్న ఈ సూక్తి భారతదేశంలోనూ ఆదరణ పొందింది. పార్లమెంటరీ ప్రభుత్వం కాలక్రమంలో కేబినెట్ ప్రభుత్వంగా పరిణామం చెందడానికి కారణం పాలనాధికారాల నిర్వహణలో కేబినెట్ ప్రాధాన్యం పెరగడమే. కేబినెట్‌కు కేంద్రబిందువైన ప్రధానమంత్రి ప్రాధాన్యం పెరగడంతో అధ్యక్ష తరహా ప్రభుత్వం మాదిరిగానే పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి తరహా ప్రభుత్వంగా పరిగణించాలనే వాదన ఉంది. స్వాతంత్ర్యానంతరం భారత రాజకీయాల్లో నెహ్రూ ప్రాధాన్యం, ఇందిరాగాంధి సమ్మోహన శక్తి ప్రధానమంత్రి పదవికి మరింత ప్రాధాన్యం సంతరించింది. రాజ్యాంగంలోని 53వ అధికరణ దేశ పరిపాలన మొత్తం రాష్ట్రపతి పేరు మీద నిర్వహించాలని పేర్కొంటున్నప్పటికీ 74(1) అధికరణ దేశ పరిపాలనా నిర్వహణలో రాష్ట్రపతికి సలహాలు, సహాయం కోసం ప్రధానమంత్రి అధ్యక్షతన మంత్రిమండలి ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిమండలి రాష్ట్రపతికి ఇచ్చిన సలహాలు రాష్ట్రపతి తప్పనిసరిగా పాటించాలని ఇందిరాగాంధి 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఒక ముఖ్యమైన మార్పు చేశారు. 1978లో జనతా పార్టీ ప్రభుత్వం 44వ సవరణ ద్వారా రాష్ట్రపతి ప్రధాని నాయకత్వంలోని మంత్రిమండలి ఇచ్చిన సలహాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం లేదని వాటిని పునఃపరిశీలనకు పంపవచ్చుననే మార్పు చేశారు. కేంద్ర మంత్రి మండలి అదే విషయాన్ని రెండోసారి ఆమోదించి రాష్ట్రపతికి పంపినపుడు ఆ అంశాన్ని తప్పనిసరిగా ఆమోదించాలని పేర్కొన్నారు. ఈ సవరణల ద్వారా భారతదేశంలో రాష్ట్రపతి నామమాత్రమైన అధికారిగా, ప్రధానమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి వాస్తవాధికారిగా పనిచేయడం జరుగుతోంది. ప్రధానమంత్రి భారత రాజకీయాల్లో ప్రాధాన్యం వహించడానికి రాజ్యాంగ, రాజకీయ కారణాలు, వ్యక్తి ఆకర్షణ మొదలైన అంశాలు తోడ్పడుతున్నాయి.

1. కింద పేర్కొన్న వారిలో ముఖ్యమంత్రి పదవి అధిష్ఠించకుండానే ప్రధానమంత్రి పదవిని చేపట్టిన వారు ఎవరు? (సివిల్స్ – 1994)

1) మొరార్జీ దేశాయ్ 2) చరణ్ సింగ్ 3) వి.పి.సింగ్
4) చంద్రశేఖర్ 5) పి.వి.నరసింహారావు

ఎ) 1, 2, 4 బి) 2, 3, 5
సి) 2 మాత్రమే డి) 4 మాత్రమే

సమాధానం: డి

పైన పేర్కొన్న వారిలో ఒక్క చంద్రశేఖర్ మాత్రమే ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి పదవి చేపట్టకుండానే ప్రధానమంత్రి పదవి చేపట్టారు. మిగిలిన వారందరూ మొదట సొంత రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాతే ప్రధానమంత్రి పదవి చేపట్టారు.

2. కింది అంశాల్లో రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనకపోయినప్పటికీ వాస్తవంలో ఆచరణ లో ఉన్నదేది? (సివిల్స్ – 1995)

ఎ) ఆర్థికమంత్రి లోక్‌సభలో సభ్యుడై ఉండాలి
బి) లోక్‌సభలో మెజార్టీ కోల్పోతే మంత్రి రాజీనామా చేయాలి
సి) కేంద్ర మంత్రి మండలిలో దేశంలోని అన్ని ప్రాంతాలకూ ప్రాతినిధ్యం లభించాలి
డి) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులు రాజీనామా చేసిన సందర్భంలో లోక్‌సభ స్పీకర్ దేశాధిపతిగా వ్యవహరిస్తారు.

సమాధానం: బి

ప్రధానమంత్రి మొదలుకొని ఏ మంత్రైనా లోక్‌సభ లేదా రాజ్యసభలో సభ్యులుగా ఉండొచ్చు. కేంద్ర మంత్రిమండలిలో అన్ని ప్రాంతాలకూ ప్రాతినిధ్యం ఉండొచ్చు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు ఖాళీ అయినపుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. ప్రధాని నేతృత్వంలో లోక్‌సభకు సమష్టి బాధ్యత వహించాలని మాత్రమే పేర్కొన్నారు. విశ్వాసం కోల్పోతే రాజీనామా చేయాలని స్పష్టంగా పేర్కొనకపోయినప్పటికీ తప్పనిసరిగా రాజీనామా చేస్తున్నారు.

3. కింద పేర్కొన్న అంశాల్లో ప్రధానమంత్రికి సంబంధించిన వాస్తవిక అంశం?

ఎ) పార్లమెంట్‌లో ఉభయసభ్యుల నుంచి ఏ సభకు చెందినవారినైనా మంత్రులుగా ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ప్రధానమంత్రికి ఉంటుంది.
బి) భారత రాష్ట్రపతిని సంప్రదించిన తర్వాత ప్రధాని తన సహచర మంత్రి వర్గ సభ్యులను ఎంపిక చేసుకుంటారు
సి) మంత్రుల ఎంపికలో ప్రధానమంత్రికి నచ్చిన విధంగా వ్యవహరించే విచక్షణ ఉంటుంది.
డి) మంత్రుల ఎంపికలో ప్రధానికి పరిమిత అధికారాలే ఉంటాయి. ఎందుకంటే రాష్ట్రపతికి మంత్రుల ఎంపిక విషయంలో విచక్షణాధికారాలుంటాయి.

సమాధానం: సి

మంత్రులను ఎంపిక చేసుకొనే విషయంలో ప్రధానమంత్రికి పూర్తి విచక్షణాధికారం ఉంది. 75 (1) అధికరణ, ప్రధానమంత్రి సలహాను అనుసరించి రాష్ట్రపతి మంత్రులను నియమిస్తారు.

4. ఒకవేళ ప్రధానమంత్రి రాజ్యసభలో సభ్యులుగా ఉన్నట్లైతే? (సివిల్స్ – 1997)

ఎ) ప్రధానమంత్రిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినపుడు ప్రధానికి ఓటేసే అవకాశం ఉండదు
బి) బడ్జెట్‌పై లోక్‌సభలో ప్రధాని ప్రసంగించే అవకాశం లేదు
సి) ప్రధాని రాజ్యసభలో మాత్రమే ప్రసంగించగలరు
డి) ప్రధానమంత్రి పదవిని చేపట్టిన 6 నెలల్లోగా లోక్‌సభకు

ఎన్నికవ్వాలి.

సమాధానం: ఎ

ప్రధానమంత్రిగా పనిచేసేవారు రాజ్యసభ, లోక్‌సభల్లో ఏ సభలో నైనా సభ్యులుగా ఉండొచ్చు. ఉభయసభల సమావేశాల్లోనూ పాల్గొన వచ్చు. అయితే 88వ అధికరణ ప్రకారం ప్రాతినిధ్యం వహిస్తోన్న సభలో మాత్రమే ఓటు వేయాలి. అవిశ్వాస తీర్మానం లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెడుతున్నందున రాజ్యసభ సభ్యుడిగా కొనసాగే ప్రధానికి ఓటేసే అవకాశం ఉండదు.

5. మనలాంటి కేబినెట్ ప్రభుత్వ వ్యవస్థ దేశాల్లో ప్రధానమంత్రిని 'ప్రైమస్ ఇంటర్ పారెస్'గా' అభివర్ణిస్తారు. దీని అర్థం?

(గ్రూప్-2, 2002)

ఎ) ముఖ్యుడు బి) సమానుడు

సి) సమానుల్లో ప్రథముడు డి) సమానుల్లో చివరివాడు

సమాధానం: సి

కేబినెట్ ప్రభుత్వంలో ప్రధానమంత్రి సమానుల్లో ప్రథముడని లార్డ్‌మార్లే పేర్కొన్నారు. ప్రధానమంత్రి మంత్రిమండలికి అధిపతిగా వ్యవహరిస్తారు. ప్రధాని రాజీనామా చేసినపుడు మంత్రిమండలి మొత్తం రద్దవుతుంది.

6. కేంద్ర, రాష్ట్రాల మంత్రి మండలి సభ్యుల సంఖ్య లోక్‌సభ, విధాన సభ సభ్యుల సంఖ్యల్లో 1/10 వంతుకు మించకుండా ఏర్పాటు చేయా లని పేర్కొనే రాజ్యాంగ సవరణ?

ఎ) 91 బి) 92 సి) 93 డి) 94

సమాధానం: ఎ

7. పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో మంత్రిమండలి గడువు దేనిపై ఆధారపడి ఉంటుంది? (గ్రూప్- 2, 1993)

ఎ) పార్లమెంట్ రెండు భాగాలపై

బి) పార్లమెంట్ దిగువ భాగం ఇష్టంపై

సి) పార్లమెంట్ ఎగువ భాగం ఇష్టంపై

డి) రాష్ట్రపతి ఇష్టంపై

సమాధానం: బి

75 (3) అధికరణ అనుసరించి కేంద్రమంత్రి మండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది. లోక్‌సభలో మెజారిటీ కాపాడుకున్నంత వరకే అధికారంలో కొనసాగుతుంది.

8. భారత రాజ్యాంగాన్ని అనుసరించి, కేంద్ర మంత్రిమండలిలో

(గ్రూప్ -1, 2004)

ఎ) మంత్రులందరూ సమానులే

బి) మిగిలిన మంత్రులకంటే కేబినెట్ మంత్రు లు ఉన్నతులు

సి) డిప్యూటీ మంత్రులు స్టేట్ మంత్రుల కంటే ఉన్నతులు కానీ కేబినెట్ మంత్రులు కంటే హోదాలో చిన్నవారు

డి) ఏ పోర్ట్ పోలియో లేని మంత్రి హోదాలో అందరికంటే కింది స్థానంలో ఉంటాడు

సమాధానం: ఎ

భారత రాజ్యాంగం ప్రకారం మంత్రులందరూ సమానులే. రాజ్యాంగంలో మంత్రుల రకాలను పేర్కొలేదు. గోపాలస్వామి అయ్యంగార్ కమిటీ సూచనను అనుసరించి కేబినెట్, స్టేట్, డిప్యూటీ మంత్రులుగా స్థాయిలను నిర్ణయించారు. 74, 75, 77, 78 అధికరణలో కేవలం మంత్రి మండలి అనే పదాన్ని మాత్రమే వాడారు. 44వ సవరణ ద్వారా కేబినెట్ అనే పదాన్ని 352 అధికరణలో 1978లో చేర్చారు.

9. కింద పేర్కొన్న ప్రధానమంత్రుల క్రమానుగత శ్రేణిని గుర్తించండి.

1. ఇందిరాగాంధి 2. రాజీవ్‌గాంధి 3. చరణ్‌సింగ్
4. మొరార్జీ దేశాయ్ 5. చంద్రశేఖర్
6. గుల్జారీలాల్‌నందా

ఎ) 6, 1, 4, 3, 2, 5

బి) 6, 4, 2, 5, 1, 3

సి) 6, 2, 4, 5, 3, 1

డి) 4, 1, 2, 3, 6, 5

సమాధానం: ఎ

రాష్ట్రపతి

రాజ్యాంగాధిపతిగా రాష్ట్రపతి

భారత దేశాధిపతైన రాష్ట్రపతి పేరు మీద దేశ పరిపాలన మొత్తం నిర్వహించే పద్ధతిని మనం అమెరికా నుంచి గ్రహించాం. మన దేశం అనుసరించే పార్లమెంటరీ ప్రభుత్వం ప్రకారం ఇద్దరు అధిపతులు ఉన్నారు. రాష్ట్రపతి రాజ్యాంగ అధిపతిగా వ్యవహరించగా ప్రభుత్వాధిపతిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తున్నారు. దేశ పరిపాలనలో రాష్ట్రపతికి సలహాలు, సహాయాన్ని అందించడానికి ప్రధానమంత్రి అధ్యక్ష తన మంత్రిమండలి ఉంటుందని రాజ్యాంగంలోని 74(1) అధికరణ పేర్కొంటోంది. మంత్రిమండలి అధిపతైన ప్రధానమంత్రి మొదలుకొని ముఖ్యమైన రాజ్యాంగ సంస్థల అధికారులందరినీ రాష్ట్రపతి నియమిస్తారు. రాష్ట్రపతికి పార్లమెంట్‌లో సభ్యత్వం లేకపోయినప్పటికీ దేశ అత్యున్నత శాసనశాఖైన పార్లమెంట్‌లో భాగస్వామి. పార్లమెంట్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి ఆమోదం ద్వారానే చట్టంగా మారుతాయి. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాన్ని మొదలుకొని ఉన్నత న్యాయస్థానాలిచ్చిన తీర్పులపై న్యాయపరంగా క్షమాభిక్షనిచ్చే అధికారం కూడా రాష్ట్రపతికి ఉంది. విదేశాలతో యుద్ధాన్ని ప్రకటించే, విరమించే, సంధి కుదుర్చుకునే అధికారం సర్వసైన్యాధ్యక్షుడైన రాష్ట్రపతికి ఉంది. రాజ్యాంగ రూపశిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్.. మన రాష్ట్రపతి బ్రిటిష్ రాజమకుటంలా దేశ ఏలిక మాత్రమే. కానీ దేశాన్ని పరిపాలించలేరు. పరిపాలన ప్రధానమంత్రి నాయకత్వంలోని మంత్రిమండలి నిర్వహిస్తుందని పేర్కొనడం వాస్తవం. అన్ని పోటీ పరీక్షల్లోనూ భారత రాష్ట్రపతి పైన అనేక ప్రశ్నలు అడుగుతున్నారు. అందువల్ల రాష్ట్రపతికి సంబంధించిన సమగ్ర అవగాహన కల్పించుకోవాలి.

1. రాష్ట్రపతిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు?

ఎ) రాజ్యసభ, లోక్‌సభ, విధాన పరిషత్‌కు ఎన్నికైన సభ్యులు
బి) రాజ్యసభ, లోక్‌సభ, విధానసభ సభ్యులు
సి) రాజ్యసభ, లోక్‌సభ, విధానపరిషత్, విధాన సభలకు ఎన్నికైన సభ్యులు
డి) ఏదీ కాదు

సమాధానం: డి

వివరణ: వాస్తవంగా రాష్ట్రపతిని ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజ్‌లో రాజ్యసభ, లోక్‌సభ, రాష్ట్రాల విధాన సభలకు ఎన్నికైన సభ్యులు మాత్రమే ఎన్నికలో పాల్గొంటారు. విధానపరిషత్ సభ్యులకు, పార్లమెంట్‌లోని విధానసభల్లోని నియామక సభ్యులకు రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేదు.

2. కింది వ్యాఖ్యాలను పరిశీలించండి.

(సివిల్స్-2003)

రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్నికల గణం...

1) రాష్ట్ర శాసనసభలో ఎన్నికైన సభ్యుల ఓటు విలువ = రాష్ట్ర జనాభా/ఎన్నికైన సభ్యులు × 100
2) పార్లమెంట్ సభ్యుల ఓటు విలువ = ఎన్నికైన అందరి శాసన సభ్యుల మొత్తం ఓటు విలువ/ఎన్నికైన మొత్తం పార్లమెంట్ సభ్యుల ఓట్లు
3) ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 5000కు పైగా సభ్యులు ఎన్నికయ్యారు.

ఎ) 1, 2 బి) 2 సి) 1, 3 డి) 3

సమాధానం: బి

వివరణ: భారత రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనే ఎలక్టోరల్ కాలేజ్‌లోని సభ్యులైన పార్లమెంట్ ఉభయసభల్లోని ఎన్నికైన సభ్యుల ఓట్ల విలువ. దేశంలోని మొత్తం రాష్ట్రాల్లోని ఎన్నికైన శాసనసభ్యుల ఓట్లతో సమానం అంటే ఈ పద్ధతి మన రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాన్ని తెలుపుతుందనే భావన ఉంది.

3. రాష్ట్రపతి హోదా? (గ్రూప్-1, 1994)

ఎ) ప్రభుత్వానికి అధినేత
బి) దేశానికి, ప్రభుత్వానికి అధినేత
సి) దేశానికి అధినేత డి) ఇవేవీ కావు

సమాధానం: సి

వివరణ: రాజ్యాంగంలోని 52వ అధికరణ ప్రకారం దేశానికి అధిపతిగా రాష్ట్రపతి వ్యవహరిస్తారు. ప్రభుత్వాధిపతిగా వ్యవహరించేది ప్రధానమంత్రి.

4. రాష్ట్రపతి తన పదవికి రాజీనామా చేయాలనుకుంటే రాజీనామా పత్రాన్ని ఎవరికి సమర్పించాలి? (గ్రూప్-1, 2004)

ఎ) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
బి) ప్రధానమంత్రి సి) ఉప రాష్ట్రపతి
డి) లోక్‌సభ స్పీకర్

సమాధానం: సి

వివరణ: రాష్ట్రపతి తన రాజీనామా పత్రాన్ని ఉపరాష్ట్రపతికి అందించాలి. ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అందించాలని 1969లో సవరించిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవీ బాధ్యతల నిర్వహణ చట్టం-1952లో చేర్చారు.

5. ఆర్థికేతర బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపినపుడు? (గ్రూప్-2, 2002)

ఎ) బిల్లులను ఆమోదించవచ్చు
బి) పునఃపరిశీలనకు తిప్పి పంపవచ్చు
సి) ఆమోదించకుండా తన దగ్గర అట్టిపెట్టుకోవచ్చు
డి) పైవన్నీ

సమాధానం: డి

వివరణ: ఆర్థికేతర బిల్లులు అంటే సాధారణ బిల్లులుగానే పరిగణించాలి. సాధారణ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించవచ్చు, తిరస్కరిం

చవచ్చు లేదా పునఃపరిశీలనకు వెనుకకు పంపవచ్చు లేదా ఎలాంటి నిర్ణయం తెలుపకుండా ఉండవచ్చు. ఆర్థిక బిల్లుల విషయంలో మాత్రం తప్పనిసరిగా ఆమోదించాలి.

6. లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేసే అధికారం ఎవరికుంది?
(గ్రూప్-2, 1998)

ఎ) రాష్ట్రపతి బి) స్పీకర్
సి) ప్రధాని డి) ఉపరాష్ట్రపతి

సమాధానం: ఎ

వివరణ: లోక్‌సభను స్పీకర్ అడ్జోర్న్ చేయగలరు అంటే తాత్కాలికంగా వాయిదా వేయగలరు కానీ లోక్‌సభను ప్రోరోగ్ అంటే దీర్ఘకాలికంగా వాయిదా వేయగల అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంది.

7. ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా మంత్రిమండలి పంపిన విషయాన్ని పునఃపరిశీలన కోసం తిరిగి వెనుకకు పంపే అధికారం రాష్ట్రపతికి కల్పించారు? (సివిల్స్-2002)

ఎ) 39 బి) 40 సి) 42 డి) 44

సమాధానం: డి

వివరణ: 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వ కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర మంత్రిమండలి పంపిన విషయాన్ని రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాలనే నిబంధన చేర్చారు. 1978లో జనతా ప్రభుత్వం రూపొందించిన 44వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర మంత్రిమండలి పంపిన విషయాన్ని రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాల్సిన అవసరం లేదని పునఃపరిశీలనకు వెనుకకు పంపే అవకాశాన్ని కల్పించారు.

8. రాష్ట్రపతిని అభిశంసించే తీర్మానం ప్రవేశపెట్టాలంటే ఎందరి ఆమోదం కావాలి? (గ్రూప్-1, 1984)

ఎ) సభ మొత్తం సభ్యుల్లో 10 శాతానికి తక్కువ కాకుండా
బి) ఉభయసభల మొత్తం సభ్యుల్లో 10 శాతానికి తక్కువ కాకుండా
సి) ఒక సభ మొత్తం సభ్యుల్లో 1/4 వంతుకు తక్కువ కాకుండా
డి) ఉభయసభల మొత్తం సభ్యుల్లో 1/4 వంతుకు తక్కువ కాకుండా

సమాధానం: సి

వివరణ: భారత రాష్ట్రపతిని పదవి నుంచి తొలగిస్తూ ప్రవేశపెట్టే మహాభియోగ తీర్మానాన్ని పార్లమెంట్‌లోని ఉభయసభల్లో దేనిలో ప్రవేశపెట్టాలన్నా ఆ సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో కనీసం 1/4 వంతు సభ్యులకు తక్కువ కాకుండా సంతకాలు చేయాలి.

9. కింది వాటిలో రాష్ట్రపతి శాసనాధికారం కానిది?
(ఎంపీడీఓ-1997)

ఎ) ఆర్డినెన్స్‌లను జారీ చేయడం
బి) పార్లమెంట్ సమావేశాల ముగింపు
సి) పార్లమెంట్‌కు సందేశాలు పంపడం
డి) పార్లమెంట్‌లో సభ్యత్వాన్ని కలిగి ఉండటం

సమాధానం: డి

వివరణ: రాష్ట్రపతిని పార్లమెంట్‌లో భాగంగా పరిగణించినప్పటికీ, వారి ఆమోదంతోనే బిల్లులు శాసనంగా మారినప్పటికీ రాష్ట్రపతికి పార్లమెంట్‌లో సభ్యత్వం ఉండదు.

10. భారత రాష్ట్రపతి ఆర్డినెన్స్‌లను జారీ చేసే సందర్భం?
(గ్రూప్-1, 1994)

ఎ) పార్లమెంట్ బిల్లులను ఆమోదించని పరిస్థితిలో
బి) పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు ఏదైనా అత్యవసర విషయం మీద
సి) దేశానికి ఏదైనా ప్రమాదం ఉండే సందర్భంలో
డి) పై అన్ని సందర్భాల్లో

సమాధానం: బి

వివరణ: భారత పార్లమెంట్ సమావేశంలో లేనపుడు ఏదైనా అత్యవసర విషయం మీద రాష్ట్రపతి 123 అధికరణ ప్రకారం ఆర్డినెన్స్‌లను జారీచేస్తారు. ఇవి సాధారణ శాసనాల మాదిరి అమల్లో ఉంటాయి. అయితే తిరిగి పార్లమెంట్ సమావేశమైన ఆరు వారాల్లోగా ఆమోదించాలి.

11. కింది వాటిలో రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రకటనకు పర్యవసనాలు కానివేవి? (సివిల్స్-1998)

1) రాష్ట్ర శాసనసభ రద్దు
2) రాష్ట్రంలో మంత్రిమండలి భర్తరఫ్
3) స్థానిక సంస్థల రద్దు
4) రాష్ట్రాల పాలనను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం

ఎ) 1, 2, 4 బి) 1, 3
సి) 2, 3 డి) 1, 3, 4

సమాధానం: ఎ

వివరణ: ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించగానే ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేస్తారు. ఆ రాష్ట్ర పరిపాలనను కేంద్రం గవర్నర్ ద్వారా కొనసాగిస్తుంది. ఆ రాష్ట్ర శాసనసభను సస్పెండ్ చేయవచ్చు లేదా రద్దు చేయవచ్చు.

12. అంతర్‌రాష్ట్ర మండలిని ఏర్పాటు చేసే అధికారం ఎవరికుంది?
(సివిల్స్-1996)

ఎ) పార్లమెంట్ బి) కేంద్ర ప్రభుత్వం
సి) రాష్ట్రపతి డి) జాతీయాభివృద్ధి మండలి

సమాధానం: సి

వివరణ: కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సన్నిహిత సహకార సంబంధాలను నెలకొల్పడం కోసం కేంద్ర రాష్ట్రాల మధ్య తలెత్తే సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసం రాజ్యాంగంలోని 263 అధికరణ ప్రకారం రాష్ట్రపతి అంతర రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయవచ్చు.

పార్లమెంటరీ తరహా విధానంలో రాష్ట్రపతి ప్రథమ పౌరుడిగా, రాజ్యాంగాధిపతిగా వ్యవహరిస్తారు. దేశాధిపతి పేరుమీద పాలన నిర్వహించే పద్ధతిని అమెరికా నుంచి గ్రహించాం. అయితే బ్రిటన్ రాజ్యాంగాన్ని అనుసరించి దేశాధిపతి నామమాత్ర అధికారిగా మాత్రమే వ్యవహరిస్తారు. ప్రధానమంత్రి-మంత్రిమండలి; రాష్ట్రపతి -మంత్రిమండలి-పార్లమెంట్‌కు మధ్య సంబంధాలు భారత రాజకీయ వ్యవస్థలో ప్రాముఖ్యమున్న అంశాలు. ఈ క్రమంలో రాష్ట్రపతి-పార్లమెంట్‌కు మధ్య రాజ్యాంగ సంబంధాలపై వివిధ పోటీ పరీక్షల్లో విభిన్న ప్రశ్నలడుగుతున్నారు.

1. రాజ్యసభకు పదవి రీత్యా ఉపరాష్ట్రపతి అధ్యక్షుడు. ఈ విధానం ఏ దేశం నుంచి గ్రహించాం? (డీఎల్-2007)

ఎ) అమెరికా బి) బ్రిటన్
సి) కెనడా డి) ఆస్ట్రేలియా

సమాధానం: ఎ

హెచ్.వి. కామత్ సూచనల ప్రకారం ఉపరాష్ట్రపతి పదవి ఏర్పాటును అమెరికా నుంచి గ్రహించాం. అదేవిధంగా ఉపరాష్ట్రపతి పదవి రీత్యా రాజ్యసభకు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

2. పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో మంత్రిమండలి గడువు ఎవరి విశ్వాసంపై ఆధారపడుతుంది? (గ్రూప్-2బి,1993)

ఎ) పార్లమెంట్ ఉభయ సభలు
బి) పార్లమెంట్ దిగువ సభ
సి) పార్లమెంట్ ఎగువ సభ
డి) రాష్ట్రపతి

సమాధానం: బి

పార్లమెంటరీ ప్రభుత్వం పార్లమెంట్‌లోని దిగువసభైన లోక్‌సభలో సాధించే మెజారిటీ ద్వారా ఏర్పడుతుంది. ప్రభుత్వం లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది. లోక్‌సభలో మెజారిటీ అంటే విశ్వాసం ఉన్నంతవరకే పదవిలో కొనసాగుతుంది.

3. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడానికి ఉండాల్సిన పరిస్థితులు? (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్-2008)

ఎ) రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం
బి) కేబినెట్ మెజార్టీ కోల్పోయి ఇతర పార్టీలకూ మెజార్టీ లేకపోవడం
సి) కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించకపోవడం
డి) పైవన్నీ

సమాధానం: డి

356 అధికరణ ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు తరచూ పడిపోవడం, ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడకపోవడం, ఉత్తరప్రదేశ్‌లో మాదిరిగా అసలు ప్రభుత్వమే ఏర్పడకపోవడం, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిన సందర్భాలను రాజ్యాంగ సంక్షోభంగా పరిగణిస్తారు. అందువల్లే ఈ పరిస్థితిని రాజ్యాంగ అత్యవసర పరిస్థితి అంటారు.

4. రాజ్యసభ అధ్యక్షులకు? (గ్రూప్-2, 2003)

ఎ) ఓటు వేసే హక్కుండదు
బి) ఒక అంశంపై సమాన ఓట్లు వచ్చిన సందర్భంలోనే ఓటు ఉంటుంది
సి) ఇతర సభ్యుల మాదిరిగానే ఓటుహక్కు ఉంటుంది
డి) రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలో మాత్రమే ఓటుహక్కు ఉంటుంది

సమాధానం: బి

ఉపరాష్ట్రపతి రాజ్యసభలో సభ్యులు కారు. అందువల్ల సాధారణ పరిస్థితుల్లో ఓటుహక్కు ఉండదు. 100వ అధికరణ అనుసరించి రాజ్యసభలో ఏదైనా బిల్లుపై బలాలు సమానమైనపుడు ఉపరాష్ట్రపతి ఓటుహక్కు వినియోగించుకోవచ్చు.

5. మన దేశంలో పార్లమెంటరీ ప్రభుత్వానికి బదులు అధ్యక్ష తరహా ప్రభుత్వ పద్ధతిని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనకు కారణం? (గ్రూప్-1, 1994)

ఎ) సామాజిక స్ఫూర్తి ఉన్న నాయకులు శాసనసభ్యులుగా ఎన్నిక కాకపోవడం
బి) మంత్రులందరూ లోక్‌సభ సభ్యులు కాకపోవడం
సి) నేర్పరులు, నిపుణులు ఎప్పుడూ మంత్రులు కాకపోవడం
డి) పాలనలో అవినీతి, అసమర్థత ప్రజల్లో అసంతృప్తి కలిగించడం

సమాధానం: డి

పై సమాధానాలన్నీ వాస్తవికతకు దగ్గరగా ఉన్నప్పటికీ దేశంలో ప్రస్తుతం ఏర్పడుతున్న అస్థిర ప్రభుత్వాలు, అసమర్థత, అవినీతి పేరుకుపోవడం..లాంటి కారణాలతో స్థిరమైన ప్రభుత్వం అంటే అధ్యక్ష ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టాలనే భావన ఉంది.

6. లోక్‌సభ కస్టోడియన్‌గా ఎవరిని పరిగణిస్తారు? (సివిల్స్-1994)

ఎ) ప్రధానమంత్రి బి) ప్రతిపక్ష నాయకులు
సి) పాలకపక్ష చీఫ్ విప్ డి) లోక్‌సభ స్పీకర్

సమాధానం: డి

లోక్‌సభకు అధ్యక్షత వహించే స్పీకర్‌ను కస్టోడియన్‌గా పేర్కొవడానికి కారణం ఆయన పార్లమెంట్ సభ్యుల హక్కుల సంరక్షకులుగా వ్యవహరిస్తారు. లోక్‌సభ సెక్రటేరియట్ స్పీకర్ ఆధీనంలోనే ఉంటుంది.

7. లోక్‌సభ సాధారణ గడువును దేని ద్వారా పొడగించవచ్చు?

(సివిల్స్-1994)

ఎ) పార్లమెంట్ చేసిన చట్టం బి) సుప్రీంకోర్టు ఆదేశం
సి) రాష్ట్రపతి ఆదేశం డి) ప్రధానమంత్రి ఆదేశం

సమాధానం: ఎ

లోక్‌సభ సాధారణ గడువు ఐదేళ్లు. అయితే జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో పార్లమెంట్ చేసే చట్టం ప్రకారం ఏడాది వరకు అదనంగా పొడిగించవచ్చు. ఈ సందర్భంలో అత్యవసర పరిస్థితి ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలి.

8. కింద పేర్కొన్న ఏ పరిస్థితుల్లో భారత రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగిస్తారు?

1) ప్రధాని, కేబినెట్‌మంత్రి మధ్య వివాదం ఏర్పడటం
2) లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేక, ప్రధానమంత్రి ఎంపిక చేయాల్సి రావడం
3) లోక్‌సభలో పాలకపక్షం మెజారిటీ కోల్పోవడం
4) కేంద్ర కేబినెట్ సలహాను పునఃపరిశీలనకు పంపడం

సరైన సమాధానం?(సివిల్స్-1994)

ఎ) 1 బి) 1, 2
సి) 2, 3, 4 డి) 3, 4

సమాధానం: సి

భారత రాష్ట్రపతికి అనేక విచక్షణాధికారాలు ఉన్నాయి. ఏ పార్టీ మెజార్టీ సాధించనప్పుడు ప్రధానమంత్రి నియామకం, మెజార్టీ కోల్పోయిన మంత్రిమండలిని రద్దు చేయడం, ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడే పరిస్థితి లేనప్పుడు లోక్‌సభను రద్దు చేయడం, మంత్రిమండలి సలహాపై ఎలాంటి నిర్ణయం తెలపకపోవడం లేదా పునఃపరిశీలనకు పంపడం వంటి నిర్ణయాలు తన సొంత విచక్షణతో నిర్వహించవచ్చు.

9. పార్లమెంటరీ ప్రభుత్వం విజయవంతంగా పనిచేయడం ఏ వ్యవస్థపై ఆధారపడి ఉంది? (సివిల్స్-1994)

ఎ) ఒకే పార్టీ బి) రెండు పార్టీలు
సి) అనేక పార్టీలు డి) పార్టీ రహిత

సమాధానం: బి

సాధారణంగా పార్లమెంటరీ ప్రభుత్వ విధానం అనుసరించే దేశాల్లో బహుళ పార్టీ వ్యవస్థలే ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల ఏ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించక సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. అవి కూడా పదవీకాలానికి ముందే పడిపోతున్నాయి. మన దేశం కూడా దీనికి మినహాయింపు కాదు. పార్లమెంటరీ వ్యవస్థ ప్రారంభమైన బ్రిటన్‌లో రెండు పార్టీల వ్యవస్థ ఉండటం వల్ల ప్రభుత్వాలు సుస్థిరంగా ఉంటున్నాయి.

10. ప్రధానమంత్రి విషయంలో వీటిలో రాజ్యాంగ బద్ధ బాధ్యత ఏది? (సివిల్స్-1995)

ఎ) రాష్ట్రపతి, రక్షణ దళాలకు సర్వసైన్యాధ్యక్షుడిగా ఉంటాడు. కాబట్టి రాష్ట్రపతి పూర్వామోదంతోనే ప్రధానమంత్రి రక్షణకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.
బి) పరిపాలన, శాసన నిర్మాణ ప్రతిపాదనలకు సంబంధించిన కేబినెట్ నిర్ణయాలు ప్రధానమంత్రి రాష్ట్రపతికి తెలపాలి.
సి) మంత్రులను రాష్ట్రపతి నియమిస్తారు కాబట్టి వారి శాఖల కేటాయింపులో రాష్ట్రపతి ఆదేశం మేరకే ప్రధానమంత్రి వ్యవహరించాలి.
డి) తగిన మెజార్టీ లేని పార్టీ నాయకుడైతే రాష్ట్రపతి నిర్ణయించిన గడువు లోపు పార్లమెంటు ఉభయసభల్లో ప్రధానమంత్రి బలాన్ని రుజువు చేసుకోవాల్సి ఉంటుంది.

సమాధానం: బి

ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని మంత్రిమండలి సలహాలను అనుసరించి, రాష్ట్రపతి పేరు మీద నిర్ణయాలుంటాయి. ప్రధాని సలహా ప్రకారం మంత్రుల నియామకం, శాఖలు కేటాయింపు రాష్ట్రపతి చేస్తారు. ఏ పార్టీకీ మెజార్టీ రాని పక్షంలో రాష్ట్రపతి నియమించిన ప్రధానమంత్రి లోక్‌సభలో నిర్ణీత గడువులోగా మెజార్టీ నిరూపించుకోవాలి.

11. వీటిలో సాధారణ మెజార్టీతో రాజ్యాంగ నిబంధనలను సవరించడానికి పార్లమెంట్‌కు అధికారం ఉన్న అంశాలు?(సివిల్స్-1995)

1) రాష్ట్రాల పేర్లు, సరిహద్దులు, ప్రాంతాల సవరణ
2) అదనపు న్యాయమూర్తుల నియామకం
3) రాష్ట్ర శాసన వ్యవస్థలో రెండో సభను రద్దు చేయడం
4) షెడ్యూల్డ్ ప్రాంతాల పాలన

ఎ) 1, 2, 3 బి) 1, 2, 4
సి) 1, 3, 4 డి) 2, 3, 4

సమాధానం: సి

పై అంశాలన్నీ పార్లమెంట్ సాధారణ మెజార్టీతోనే సవరిస్తోంది. అదనపు న్యాయమూర్తులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతిని సంప్రదించి నియమిస్తారు. ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు.

శాసన పరిషత్ రద్దు విధానం..

భిన్నత్వానికి నిలయమైన మన దేశానికి పార్లమెంటరీ తరహా ప్రభుత్వమే ఉత్తమమైందని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఆంగ్లేయులు 1853 చట్టం ద్వారా పార్లమెంటరీ ప్రభుత్వానికి పునాదులు వేసి, 1919 మాంటెంగ్-చేమ్స్‌ఫర్డ్ సంస్కరణల ద్వారా స్పష్టమైన రూపం తెచ్చారు. 1935 భారత ప్రభుత్వ చట్టంతో పూర్తి స్వరూపాన్ని సంతరించుకొంది. కేంద్రంలో పార్లమెంట్ (శాసన శాఖ) ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టే రాష్ట్రంలో కూడా అనుసరించారు. అంటే మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టి సూత్రంపై ఆధారపడి పని చేస్తున్నాయి. గవర్నర్‌ను కూడా ఎన్నుకునే పద్ధతి ప్రవేశపెట్టాలని రాజ్యాంగ పరిషత్ సలహాదారుడు బీఎన్ రావు సూచిస్తే.. అంబేద్కర్, హెచ్‌వీ కామత్‌లు వ్యతిరేకించారు. గవర్నర్‌ను రాష్ట్రపతి నియమించే పద్ధతిని కెనడా నుంచి గ్రహించారు. శాసనసభ ఎన్నికల్లో మెజార్టీ సాధించిన వారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తారు.

1. గవర్నర్ నియామకాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?

(గ్రూప్-1, 2004)

ఎ) భారత పౌరుడై ఉండాలి

బి) 30 ఏళ్ల పూర్తయి ఉండాలి

సి) పార్లమెంట్, శాసన సభల్లో సభ్యులై ఉండరాదు

డి) ఆదాయం లభించే ఏ ఇతర పదవిలో ఉండరాదు

జ: బి

గవర్నర్‌గా నియమితులయ్యే వ్యక్తి 35 ఏళ్ల నిండి ఉండాలి. రాజ్యాంగంలోని 157వ ఆర్టికల్ గవర్నర్‌కు సంబంధించిన అర్హతల గురించి పేర్కొంటోంది.

2. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులకు సంబంధించి సరైంది?

(గ్రూప్-1, 2004)

ఎ) వీరిని రాష్ట్రపతి నియమిస్తారు, తొలగిస్తారు

బి) వీరిని గవర్నర్ నియమిస్తారు, తొలగిస్తారు

సి) రాష్ట్రపతి నియమిస్తారు, గవర్నర్ తొలగిస్తారు

డి) గవర్నర్ నియమిస్తారు, రాష్ట్రపతి తొలగిస్తారు

జ: డి

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను గవర్నర్ నియమిస్తారు. అసమర్థత, దుష్ప్రవర్తన వంటి కారణాలతో రాష్ట్రపతి తొలగిస్తారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను తొలగించినట్లే.. సుప్రీం కోర్టు కమిటీ విచారణ సిఫార్సులను అనుసరించి తొలగిస్తారు.

3. రాష్ట్ర శాసనసభలో ఏ పార్టీకీ మెజార్టీ రాని పక్షంలో ముఖ్యమంత్రి నియామకం కోసం గవర్నర్ ప్రధానంగా పరిశీలించాల్సిన విషయం?

(గ్రూప్-1, 1999)

ఎ) స్థిరమైన మెజార్టీ పొందే అవకాశమున్న యోగ్యులైన వారిని వెతకడం

బి) శాసన సభలో పెద్ద రాజకీయ పార్టీ

సి) అనేక పెద్ద పార్టీల కూటమి

డి) పార్టీ కార్యక్రమానికి దాని సభ్యుల విధేయత

జ: ఎ

ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగించి ముఖ్యమంత్రిని నియమిస్తాడు. సాధారణంగా సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరనే విశ్వాసం ఉన్న వ్యక్తినే ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

4. ఏ రాష్ట్ర శాసనసభలోనైనా గరిష్ట స్థాయిలో ఎంతమంది సభ్యులను అనుమతిస్తారు?

(సివిల్స్-1996)

ఎ) 400 బి) 425 సి) 500 డి) 545

జ: సి

1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం రాష్ట్ర శాసన సభలో కనిష్ట సభ్యుల సంఖ్య 60, గరిష్ట సభ్యుల సంఖ్యను 500గా నిర్ణయించారు. అయితే కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని మినహాయింపులిచ్చారు. తక్కువ శాసనసభ్యులున్న రాష్ట్రం సిక్కిం(32), ఎక్కువ సభ్యులున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్(403).

5. రాష్ట్ర శాసన సభ సమావేశం కావడానికి అవసరమైన కోరం ఎంత?

(సివిల్స్-1996)

ఎ) 30 మంది సభ్యులు లేదా మొత్తం సభ్యుల్లో పదో వంతు. ఏది తక్కువైతే అది.

బి) మొత్తం సభ్యుల్లో సగం మంది

సి) మొత్తం సభ్యుల్లో పదో వంతు

డి) పది మంది లేదా మొత్తం సభ్యుల్లో పదో వంతు. ఏది తక్కువైతే అది.

జ: డి

రాజ్యాంగంలోని 189 అధికరణ రాష్ట్ర శాసన సభలోని కోరం గురించి వివరిస్తుంది. శాసన సభ సమావేశం కావడానికి మొత్తం సభ్యుల్లో 1/10గా నిర్ణయించారు. అయితే కొన్ని రాష్ట్రాల్లో సభ్యుల సంఖ్య తక్కువగా ఉండటంతో కనీసం 10కి తక్కువకాకుండా అనే అంశాన్ని కూడా చేర్చారు.

6. రాష్ట్రంలోని శాసన పరిషత్‌ను రద్దు చేయడానికి అనుసరించాల్సిన విధానం ఎమిటి?

1) రాజ్యసభ తీర్మానం ఆమోదించాలి

2) రాజ్యాంగంలో నిర్ణయించిన విధంగా ప్రత్యేక మెజార్టీతో రాష్ట్ర శాసనసభ తీర్మానం ఆమోదించాలి

3) శాసన పరిషత్‌ను రద్దు చేస్తూ, పార్లమెంట్ శాసనం చేయాలి.

4) బిల్లు విషయంలో మాదిరిగానే సాధారణ మెజార్టీతో రాష్ట్ర శాసనసభ తీర్మానం ఆమోదించాలి

ఎ) 1,2 బి) 2, 3 సి) 1,3 డి) 1,4

జ: బి

రాష్ట్రంలో విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయడానికి, రద్దు చేయడానికి రాజ్యాంగంలోని 169 అధికరణ ప్రకారం రాష్ట్ర విధాన సభ 2/3 వంతు మెజార్టీతో తీర్మానం ఆమోదిస్తే.. విధానపరిషత్‌ను ఏర్పాటు లేదా రద్దు చెయ్యొచ్చు.

7. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎప్పుడు తొలగించవచ్చు?(సివిల్స్-1993)

1) శాసనసభ అవిశ్వాసాన్ని ఆమోదించినప్పుడు
2) రాష్ట్ర శాసన వ్యవస్థలోని ఉభయ సభలు అవిశ్వాసాన్ని ఆమోదించినప్పుడు
3) శాసనపరిషత్ లేదా రాజ్యసభలో మూడింట రెండొంతుల సభ్యులు తీర్మానం ఆమోదించినప్పుడు
4) రాష్ట్రంలోని రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందని గవర్నర్ భావించినప్పుడు

ఎ) 1,2 బి) 2,3 సి) 1,2,4 డి) 1,4

జ: డి

రాష్ట్ర విధానసభలో మెజార్టీ సంపాదించడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని చేపడుతుంది. శాసనసభలో మెజార్టీ ఉన్నంత కాలమే అధికారంలో కొనసాగుతుంది. 356 అధికరణ ప్రకారం రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం వైఫల్యం చెందిందని గవర్నర్ కేంద్రానికి నివేదిక పంపినప్పుడు ముఖ్యమంత్రిని తొలగించి ప్రభుత్వాన్ని రద్దు చెయ్యొచ్చు.

8. వీటిలో దేన్ని రద్దు చేయడం కుదరదు కానీ తీసివేయడం కుదురుతుంది? (సివిల్స్-1993)

ఎ) రాష్ట్ర శాసన పరిషత్తులు బి) రాష్ట్ర శాసన సభలు
సి) రాజ్య సభ డి) లోక్‌సభ

జ: ఎ

రాష్ట్ర శాసన సభలోని ఎగువ సభైనా విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయడం లేదా మొత్తంగా తీసివేయవచ్చు. కానీ విధాన సభ మాదిరిగా రద్దు చేయడానికి అవకాశం లేదు. విధాన సభ పదవీ కాలం ఐదేళ్లు. పదవీకాలం పూర్తైన తర్వాత రద్దు చెయ్యొచ్చు. కానీ విధాన పరిషత్ నిరంతర సభ ఇందులోని మొత్తం సభ్యులు ఒకేసారి ఎన్నిక కారు.

9. అధికరణం 213 ద్వారా రాష్ట్ర గవర్నర్‌కున్న అధికారం?

(సివిల్స్-2001)

ఎ) విచక్షణాధికారం చెలాయించడం
బి) శాసన వ్యవస్థ సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్స్‌లు ప్రకటించడం
సి) రాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తిని నియమించటం
డి) అత్యవసర అధికారాలను చెలాయించడం

జ: బి

రాష్ట్ర శాసనవ్యవస్థ సమావేశంలో లేనపుడు గవర్నర్ 213 అధికరణ ప్రకారం ఆర్డినెన్స్‌లను (ఉత్తర్వు లను) జారీ చేస్తారు. ఈ ఆర్డినెన్స్‌లకు సాధారణ శాసనాలకున్న విలువ ఉంటుంది. కానీ వీటిని తిరిగి శాసనసభ సమావేశమైన ఆరు వారాల్లోపు ఆమోదించాలి లేకుంటే రద్దవుతాయి.

10. రాష్ట్రంలోని మంత్రులను గవర్నర్ ఆమోదంతో మాత్రమే ప్రాసిక్యూట్ చేయడానికి కారణం?

(సివిల్స్-2001)

ఎ) వారు మంత్రిత్వ శాఖలకు అధిపతులుగా ఉండటం
బి) వారు ప్రజాప్రతినిధులు కావడం
సి) రాజ్యాంగ నిబంధనల కింద వారికి కొన్ని రక్షణలుండటం
డి) గవర్నర్ తరపున వారు కార్య నిర్వహణాధికారాలు చెలాయించడం

జ: డి

రాజ్యాంగంలోని 154 అధికరణ ప్రకారం రాష్ట్ర పరిపాలన మొత్తం గవర్నర్ పేరు మీద జరుగుతుంది. 166 అధికరణ ప్రకారం వివిధ మంత్రిత్వ శాఖ లకు చెందిన మంత్రులు పరిపాలనలో తమ శాఖలకు సంబంధించిన నిర్ణయాలు వారే చేసినప్పటికీ పరిపాలన కొనసాగించాల్సింది మాత్రం గవర్నర్ ద్వారా మాత్రమే. అందువల్ల గవర్నర్ అనుమతి లేనిదే ముఖ్యమంత్రి లేదా మంత్రులపై న్యాయ విచారణ చేయడానికి అవకాశం లేదు.

గవర్నర్

మన దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే పార్లమెంటరీ తరహా విధానమే రాష్ట్రాల్లోనూ అనుసరిస్తున్నారు. నిర్మాణం, పని విధానం విషయంలో ఒకే పద్ధతి అనుసరిస్తున్నప్పటికీ ఈ రెంటికి మధ్య కొన్ని తేడాలున్నాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పోలికలు, తేడాలను అధ్యయనం చేయడం ద్వారా విశ్లేషణాత్మక పరిశీలనకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర శాసనసభ అధికారాలతో పోల్చితే పార్లమెంట్ ప్రాధాన్యం అవగతమవుతుంది. గవర్నర్ నియమించే కొందరు అధికారులను రాష్ట్రపతి తొలగించవచ్చు. రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికల కమిషన్, మానవ హక్కుల కమిషన్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవులను గవర్నర్ నియమిస్తారు. అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై ఈ అధికారులను రాష్ట్రపతి తొలగిస్తారు.

1. గవర్నర్‌గా నియామకం కావడానికి అర్హతలు, షరతులు ఏవి?

1. 35 ఏళ్ల పూర్తయి ఉండాలి
2. రాష్ట్ర లెజిస్లేచర్ సభ్యత్వానికి అర్హుడై ఉండాలి
3. ఆ రాష్ట్రానికి చెందనివాడై ఉండాలి
4. రాష్ట్ర శాసనసభ సభ్యుడై ఉండాలి

ఎ) 1,2,3,4 బి) 1,2,4
సి) 1,2,3 డి) 2,3,4

జ: సి

వివరణ: శాసనసభకు ఎన్నికయ్యే వ్యక్తికుండాల్సిన అర్హతలే గవర్నర్‌గా నియమితమయ్యే వారికి ఉండాలి. కానీ శాసనసభ్యుడై ఉండకూడదు. ఆ రాష్ట్రానికి చెందినవాడై ఉండకూడదు అనేది సంప్రదాయం మాత్రమే. గతంలో డా.హెచ్‌సీ ముఖర్జీని సొంతరాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌కు గవర్నర్‌గా నియమించారు.

2. గవర్నర్‌ను అభిశంసించే అధికారం ఎవరికుంది?(గూప్-1, 1991)

ఎ) పార్లమెంట్ బి) రాష్ట్ర శాసనసభ
సి) సుప్రీంకోర్ట్ డి) ఎవరికీ లేదు

జ: డి

వివరణ: అధికరణం-155 ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంత వరకే పదవిలో కొనసాగుతారు. గవర్నర్‌ను తొలగించేది కూడా రాష్ట్రపతే. పార్లమెంట్, శాసన సభకు గవర్నర్‌ను తొలగించే అధికారం ఉండదు.

3. రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్య ఎంతకు మించకూడదని నిర్ణయించారు?

(గ్రూప్-2, 2000)

ఎ) 350 బి) 600 సి) 750 డి) 500

జ: డి

వివరణ: రాష్ట్ర విధాన సభ సభ్యుల సంఖ్య గురించి రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం విధానసభ సభ్యుల సంఖ్య కనిష్టం-60, గరిష్టం-500గా నిర్ణయించారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి జనాభా లెక్కల సేకరణ తర్వాత ఏర్పడే డీలిమిటేషన్ కమిటీ సూచనలననుసరించి పార్లమెంట్ నిర్ణయిస్తుంది.

4. వీటిలో శాసన మండలి లేని రాష్ట్రం?

(గ్రూప్-1, 2004)

ఎ) మహారాష్ట్ర బి) రాజస్థాన్
సి) కర్ణాటక డి) కేరళ

జ: ఎ, సి

వివరణ: పైన పేర్కొన్న వాటిలో రెండు(మహారాష్ట్ర, కర్ణాటక) రాష్ట్రాల్లో శాసన మండలి ఉంది. జవాబులో రెండు సరైన సమాధానాలు ఉండటం వల్ల అభ్యర్థులు అయోమయానికి గురవుతారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో శాసన మండలి ఉంది.

5. శాసనసభ బిల్లులను ఆమోదం కోసం పంపినపుడు గవర్నర్ విధి?

1. ఆమోద ముద్ర వేస్తారు
2. ఆమోదం తెలుపకుండా నిలిపివేయవచ్చు
3. రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లును రిజర్వ్ చేయవచ్చు
4. లెజిస్లేచర్‌కు ఓ సందేశంతో తిప్పి పంపవచ్చు

ఎ) 1, 2, 3 బి) 1, 2, 3, 4
సి) 2, 3 డి) 2, 3, 4

జ: బి

వివరణ: శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ఏ నిర్ణయమైనా తీసుకోవచ్చు. ఆమోదం తెలుపవచ్చు. తిరస్కరించవచ్చు. పునఃపరిశీలనకు తిప్పి పంపవచ్చు. అధికరణం-201 ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంది.

6. ఎవరి విశ్వాసం ఉన్నంత వరకు మనదేశంలోని గవర్నర్లు పదవిలో కొనసాగుతారు?

(ఎండోమెంట్ ఆఫీసర్-2008)

ఎ) పార్లమెంట్ బి) ఎలక్షన్ కమిషన్
సి) రాష్ట్రపతి డి) ప్రధానమంత్రి

జ: సి

వివరణ: గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. ఆయన విశ్వాసం ఉన్నంత వరకే పదవిలో కొనసాగుతారు. వాస్తవానికి ఆచరణలో కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు రాష్ట్రపతి నిర్ణయం తీసుకుంటారు.

7. రాష్ట్ర హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులను ఏవిధంగా తొలగించవచ్చు?(ఏపీఆర్ఓఎస్-2008)

ఎ) గవర్నర్, రాష్ట్ర శాసన మండలి విన్నపం, 2/3 వంతు మెజార్టీ
బి) రాష్ట్రపతి, పార్లమెంట్ విన్నపం, హాజరైన సభ్యుల ఓటింగ్‌లో 2/3 వంతు మెజార్టీ
సి) రాష్ట్రపతి, గవర్నర్ సిఫార్సు, రాష్ట్ర శాసనసభ తీర్మానం
డి) సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తితో

జ: బి

వివరణ: హైకోర్ట్ ప్రధాన, ఇతర న్యాయమూర్తులను అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలతో పదవి నుంచి రాష్ట్రపతి తొలగిస్తారు. రాష్ట్ర పతి న్యాయమూర్తులను తొలగించడానికి ముందు ఆరోపణలను ధ్రువీకరిస్తూ.. పార్లమెంటు ఉభయ సభలు 2/3 వంతు మెజార్టీతో తీర్మానం చేయాల్సి ఉంటుంది.

8. జమ్మూకాశ్మీర్ ప్రత్యేక హోదాను తెలియజేసేది?

(ఏపీఆర్ఓఎస్-2008)

ఎ) ప్రత్యేక న్యాయస్థానం, న్యాయవ్యవస్థ
బి) ప్రత్యేక రాజ్యాంగం
సి) ప్రత్యేక రక్షక దళం
డి) ప్రత్యేక ప్రాథమిక హక్కుల జాబితా

జ: బి

వివరణ: 1947లో జరిగిన కాశ్మీర్ విలీన పత్రం ఒప్పంద ఫలితంగా భారత రాజ్యాంగంలో 370వ అధికరణాన్ని చేర్చారు. దీని ప్రకారం జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తూ.. ప్రత్యేక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారు. ఆ రాష్ట్ర పౌరులకు ద్వంద్వ పౌరసత్వం కూడా ఉంది. ఇలాంటి వెసులుబాటు దేశంలో మరే రాష్ట్రానికీ లేదు.

9. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అధికంగా ఎంతకాలం విధించవచ్చు?

(ఏపీఆర్ఓఎస్-2008)

ఎ) మూడేళ్లు బి) ఆరు నెలలు
సి) ఏడాది డి) రెండేళ్లు

జ: ఎ

వివరణ: రాష్ట్రంలో విధించిన రాష్ట్రపతి/అధ్యక్ష పాలన గరిష్ట కాలపరిమితి మూడేళ్లు. ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలన పొడిగించాలంటే దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి ఉండాలి. లేదా ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని కేంద్ర ఎన్నికల సంఘం చెప్పాల్సి ఉంటుంది.

10. రాష్ట్రపతి ఎన్నికల సమయంలో ఏ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఓటు వేయలేరు?

(సివిల్స్-1993)

ఎ) అతడే అభ్యర్థి అయితే
బి) శాసనసభలో ఇంకా మెజార్టీ నిరూపించుకోనట్టయితే
సి) రాష్ట్ర విధాన మండలి సభ్యుడైతే
డి) తాత్కాలిక ముఖ్యమంత్రి అయితే

జ: సి

వివరణ: ముఖ్యమంత్రి విధాన సభలో సభ్యుడైతేనే రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వెయ్యొచ్చు. విధాన మండలి సభ్యులకు రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అధికారం లేదు. వీరు ఎలక్టోరల్ కాలేజీలో సభ్యులు కారు.

11. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యనిర్వాహక అధికారిగా ఉంటే, అతడికి..? (సివిల్స్-1996)

ఎ) హైకోర్ట్‌లోని ఇతర న్యాయమూర్తుల రిట్ జ్యురీస్‌డిక్షన్ ఉంటుంది
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధికార పరిధిలో
సి) గవర్నర్‌కుండే విచక్షణ ఉంటుంది
డి) ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక అధికారాలు ఉంటాయి

జ: సి

వివరణ: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యనిర్వాహణధికారాలు నిర్వహిస్తున్నందువల్ల ఆ సమయంలో రాష్ట్ర రాజ్యాంగాధిపతి (గవర్నర్)కి విచక్షణాధికారాలు ఉంటాయి. కోర్టులు విధించిన శిక్షల విషయంలో కూడా క్షమాబిక్ష విధించే విచక్షణాధికారాలు కూడా ఉన్నాయి.

రాష్ట్ర మంత్రి మండలి

భారతదేశంలో కేంద్రస్థాయిలో అనుసరించే పార్లమెంటరీ విధానాన్నే రాష్ట్రస్థాయిలో అనుసరిస్తున్నందువల్ల కేంద్ర ప్రభుత్వ నీడలే రాష్ట్ర ప్రభుత్వాలని పేర్కొంటారు. రాష్ట్ర శాసనసభ నుంచి ఏర్పడే మంత్రి మండలి శాసన సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది. రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగాధిపతిగా వ్యవహరిస్తూ నామమాత్రపు అధికారిగా రాజ్యాంగ బాధ్యతలు నిర్వహిస్తారు. న్యాయవ్యవస్థ నిర్మాణం, పని విధానం కేంద్ర స్థాయిని పోలి ఉంటుంది. జాతీయ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు, లోక్‌సభను రద్దు చేసినప్పుడు కేంద్ర మంత్రిమండలి తన విధులు కొనసాగించవచ్చు. కానీ రాష్ట్రంలో రాజ్యాంగ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు మాత్రం ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేస్తారు.

రాష్ట్రపతి పాలన సమయంలో ఆ రాష్ట్ర మొత్తం పాలనను గవర్నర్ నిర్వహిస్తారు. గవర్నర్‌కు విస్తృత అధికారాలు ఉంటాయి. 1971లో యు.ఎన్.రావు వర్సెస్ ఇందిరాగాంధీకి మధ్య తలెత్తిన వ్యాజ్యంలో లోక్‌సభను రద్దు చేసినప్పటికీ కేంద్ర మంత్రిమండలి అధికారంలో కొనసాగవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. విధానపరిషత్, విధానసభల మధ్య సంబంధాల విషయంలో కూడా రాష్ట్ర స్థాయిలో ఎగువ సభకు ఎలాంటి ప్రాధాన్యం లేదు. దేశంలో కేవలం ఆరు రాష్ట్రాల్లో మాత్రమే విధానపరిషత్‌లు ఉన్నాయి.

1. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఏ పరిస్థితుల్లో పదవి నుంచి తొలగించవచ్చు?

(సివిల్స్ 1993)

1) శాసనసభ అవిశ్వాస తీర్మాణాన్ని ఆమోదించినప్పుడు
2) ఉభయసభలు (విధానపరిషత్, విధాన సభ) అవిశ్వాస తీర్మాణాన్ని ఆమోదించినప్పుడు
3) శాసనపరిషత్ లేదా రాజ్యసభలో మూడింట రెండొంతుల మంది సభ్యులు తీర్మాణాన్ని ఆమోదించినప్పుడు
4) రాజ్యాంగ యంత్రాంగం విఫలమైందని గవర్నర్ భావించినప్పుడు

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 4 డి) 1, 4

జ: డి

వివరణ: శాసనసభలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణాన్ని సభ ఆమోదించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా చేయాలి. అలా చేయకపోతే ముఖ్యమంత్రి, మంత్రిమండలిని గవర్నర్ తొలగించవచ్చు. రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలమైనప్పుడు కూడా ముఖ్యమంత్రిని గవర్నర్ తొలగించవచ్చు.

2. రాష్ట్ర విధానసభలో గరిష్ట స్థాయిలో అనుమతించదగిన సభ్యుల సంఖ్య?

(సివిల్స్ 1996)

ఎ) 400 బి) 425 సి) 500 డి) 545

జ:సి

వివరణ: వాస్తవానికి రాజ్యాంగంలో శాసనసభ సభ్యుల సంఖ్యను నిర్దిష్టంగా నిర్ణయించకపోయినప్పటికీ 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం మేరకు కనిష్ట సభ్యులు 60గా, గరిష్ట సభ్యుల సంఖ్య 500గా పార్లమెంట్ నిర్ణయించింది. డీలిమిటేషన్ కమిటీ సూచనలను అనుసరించి సభ్యుల సంఖ్యను పార్లమెంట్ మార్పులు చేయవచ్చు.

3. రాష్ట్ర శాసనసభ సమావేశం కావడానికి కావాల్సిన కనీస సభ్యుల (కోరం) సంఖ్య ఎంత?(సివిల్స్-1996)

ఎ) 30 మంది సభ్యులు లేదా మొత్తం సభ్యుల్లో పదో వంతు మంది ఏది ఎక్కువైతే అది
బి) సభలోని మొత్తం సభ్యుల్లో సగం మంది
సి) సభలోని మొత్తం సభ్యుల్లో పదో వంతు
డి) పది మంది సభ్యులు లేదా మొత్తం సభ్యుల్లో పదో వంతు ఏది ఎక్కువైతే అది

జ:డి

వివరణ: రాజ్యాంగంలో 188వ అధికరణ ప్రకారం రాష్ట్ర శాసనసభ కోరం సభ్యుల సంఖ్య 1/10వ వంతు. కొన్ని రాష్ట్రాల్లో సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నందున కనీస సభ్యుల సంఖ్య 10 లేదా 1/10వ వంతు. ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే దాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. ఉదా: సిక్కిం శాసనసభ సభ్యుల సంఖ్య 32. అంటే కనీసం ముగ్గురు సభ్యులు సభకు హాజరైతే సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ఆ పద్ధతికి బదులుగా కనీసం 10 మంది హాజరు కావాల్సి ఉంటుంది.

4. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాలనాపరమైన బాధ్యతలు నిర్వర్తించినప్పుడు వారు?

(సివిల్స్- 1996)

ఎ) ఇతర హైకోర్టు న్యాయమూర్తుల రిట్ పరిధిలోకి వస్తారు
బి) భారత ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక నియంత్రణను కలిగి ఉంటారు.
సి) రాష్ట్ర గవర్నర్ విచక్షణాధికారాల కిందకి వస్తారు
డి) ముఖ్యమంత్రికి ప్రత్యేక అధికారాలుంటాయి

జ: సి

వివరణ: న్యాయవ్యవస్థ న్యాయపరమైన బాధ్యతలను నిర్వర్తించేటప్పుడు రాజ్య పరిధి అధికార యుత పరిధిలోకి రాదు. కానీ పాలనాపరమైన బాధ్యతలు నిర్వర్తించినప్పుడు అధికారయుత పరిధి కిందకి వస్తారు. అందువల్ల గవర్నర్ విచక్షణాధికార పరిధిలోకి వస్తారు.

5. ఆంధ్రప్రదేశ్ శాసనమండలిని రద్దు చేసిన సంవత్సరం?

(గ్రూప్ 2-2003)

ఎ) 1986 బి) 1983 సి) 1985 డి) 1987

జ:సి

వివరణ: ఎపీ విధాన పరిషత్‌ను 1958లో ఏర్పాటు చేశారు. 1985లో ఎన్‌టి రామారావు ప్రభుత్వ కాలంలో దాన్ని రద్దు చేశారు. తిరిగి 22 ఏళ్ల తరువాత 2007లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ కాలంలో పునరుద్ధరించారు.

6. రాష్ట్ర శాసనమండలి ఒక ఆర్థిక బిల్లును ఎన్ని రోజులు నిలిపివేయవచ్చు? (గ్రూప్ 2-2008)

ఎ) 21 బి)30 సి)10 డి)14

జ: డి

వివరణ: ఆర్థిక బిల్లును మొదట విధానసభలోనే ప్రవేశపెట్టాలి. విధాన సభ ఆమోదం పొందిన తరువాత విధానపరిషత్‌కు పంపినప్పుడు అది 14 రోజుల్లోగా తన నిర్ణయాన్ని తెలపాల్సి ఉంటుంది. ఆ సమయం మించితే ఆ బిల్లు ఆమోదించినట్లుగా పరిగణిస్తారు.

7. భారతదేశంలో గవర్నర్ ఎవరికి బాధ్యత వహిస్తారు? (గ్రూప్ 2- 2003)

ఎ) రాష్ట్ర శాసన వ్యవస్థ బి) భారత రాష్ట్రపతి

సి) రాష్ట్ర శాసన సభ డి) మంత్రి మండలి

జ: బి

వివరణ: గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. ఆయన విశ్వాసం ఉన్నంత వరకు పదవిలో కొనసాగుతారు. గవర్నర్‌ను బదిలీ, రీకాల్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. అందువల్ల గవర్నర్ రాష్ట్రపతికి మాత్రమే బాధ్యత వహిస్తారు.

8. హైకోర్టు న్యాయమూర్తుల నియామక సమయంలో రాష్ట్రపతి ఎవరిని సంప్రదిస్తారు? (గ్రూప్ 2- 2003)

1) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

2) భారత ప్రధాన న్యాయమూర్తి

3) రాష్ట్ర గవర్నర్

4) భారత అటార్ని జనరల్

ఎ) 1,2 బి) 1,3 సి) 2 డి) 1,2,3

జ: డి

వివరణ: హైకోర్టు సాధారణ న్యాయమూర్తుల నియామకంలో పైన పేర్కొన్న వారిలో అటార్ని జనరల్‌ను మినహాయించి మిగతావారం దరినీ రాష్ట్రపతి సంప్రదిస్తారు.

9. రాష్ట్ర మంత్రి మండలిలో మంత్రుల శాఖలు కేటాయించేది? (గ్రూప్ 2- 2000)

ఎ) తన ఇష్టాన్ని అనుసరించి గవర్నర్

బి) ముఖ్యమంత్రి

సి) మంత్రివర్గ సభ్యుల ముఖ్యమంత్రి సూచనలతో

డి) ముఖ్యమంత్రిని సంప్రదించి గవర్నర్

జ:డి

వివరణ: రాష్ట్ర మంత్రులను నియమించేది, వారి శాఖలు కేటాయించేది గవర్నర్ ఐనప్పటికీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించే నిర్ణయాలు తీసుకుంటారు.

10.ఏ విషయమైననూ రిట్‌లు జారీ చేసే కోర్టు? (గ్రూప్ 2బి-1993)

ఎ) సుప్రీంకోర్టు బి) హైకోర్టు

సి) జిల్లా సెషన్ కోర్టులు డి) దిగువ కోర్టులు

జ: బి

వివరణ: రిట్‌లను జారీ చేసే విషయంలో సుప్రీంకోర్టు అధికార పరిధి 32వ అధికరణతో పోల్చితే హైకోర్టు 226వ అధికరణ ద్వారా రిట్‌లను జారీచేసే అధికార పరిధి విస్తృతమైంది. సుప్రీంకోర్టు కేవలం ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం, హక్కుల అమలు కోసం రిట్లను జారీ చేస్తుంది. కానీ హైకోర్టులు ప్రాథమిక హక్కులకు సంబంధించి మాత్రమే కాకుండా ఆర్డినెన్స్‌లు, శాసనాలు, నోటిఫికేషన్ మొదలైన వాటి అమలు కోసం కూడా రిట్లను జారీ చేయవచ్చు.

11.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను ఎవరు తొలగించవచ్చు? (గ్రూప్ 2బి-1989)

ఎ) గవర్నర్ నియమించినప్పటికీ రాష్ట్రపతి తొలగించవచ్చు

బి) ముఖ్యమంత్రి తొలగిస్తారు

సి) కేంద్రం నియమించినప్పటికీ గవర్నర్ తొలగించవచ్చు

డి) రాష్ట్ర ప్రభుత్వమే నియమించి తొలగిస్తుంది.

జ: ఎ

వివరణ: రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యులను రాష్ట్ర గవర్నర్ నియమించినప్పటికీ తొలగించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. యూపీఎస్‌సీ సభ్యులు, చైర్మన్‌ను తొలగించే పద్ధతిలో రాష్ట్ర సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యులను తొలగిస్తారు.